@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
శనివారం
26 సెప్టెంబర్ 2026
సూర్యాపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
www.mivaartanews.com
TGBIL/25/A0512
సంపుటి : 02
సంచిక :84
పేజీలు : 12 వెల : 5/-
PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

విలేకరులు కావలెను
91-8522888459 9515342857

# రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలి




- కేరళంలో వీచే రాజకీయ మార్పు గాలులు దిల్లీలో సునామీలా మారతాయి
- కేసీ వేణుగోపాల్ నుంచి ఆర్యదాన్ మొహమ్మద్ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కేరళం లౌకిక విలువలకు కట్టుబడి ఉన్న గడ్డ
- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలి
- రాజ్యాంగ పరిరక్షణకు లౌకికవాదులు అంతా కలిగి రావాలి

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మొహమ్మద్ ఉత్తమ ప్రజాసేవ పురస్కారం-2026' అందుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేరళ మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కేరళలోని నీలంబూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో రైతులు, బడుగు - మిగతా 10లో

## ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి



- కార్యకర్తలకు మోదీ పిలుపు
- 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందన్న ప్రధాని
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని చెప్పిన నరేంద్ర మోదీ
- దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగింది

## ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు



- కేవలం దానిని వాడుకుంటున్నారు
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు
- కేవలం వారు దానిని వాడుకుంటున్నారు
- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

## కళాశాలల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

- విద్యార్థుల ఫీజులు ఖాతాల్లో వేస్తున్నారా? లేదా?
- అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్? అధికారులు తనిఖీలు
- ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు

## పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు



- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్న షా

# విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా



- గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు
- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు.

## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి



- 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు
- ఎస్ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి
- ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేం

# ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం

- రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది.
- మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు
- యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది
- ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు.



హైదరాబాద్

రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరిధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి - మిగతా 10లో

# వెంటనే మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి

- గోదావరిలో వరద పోతుంటే.. బురద రాజకీయాలేనా
- ఎల్‌నినోను కారణంగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు
- నీళ్ల లేక సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నడవని పరిస్థితి
- ఎండిన రిజర్వాయర్లకు కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యమే కారణం
- ఇప్పటికైనా కళ్లు తెరవండి.. మోటార్లు నడిపి గోదావరి నీటిని రిజర్వాయర్లకు మళ్లించండి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ



# సంపాదకీయం

## మలుపులు తిరుగుతున్న ఈసీ వ్యవహారం

ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘంలో తీవ్ర కలకలం రేపుతోంది. అర్హులైన ఓటర్ల పేరును జాబితా నుంచి తొలగించడం, అలాగే అధికారిక నిర్ణయాలలో పారదర్శకత లోపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 10 నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలు ఈసీ తీసుకున్న పలు నిర్ణయాలపై దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడటంతో ఈ వివాదం మరింత ముదిరింది. సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు కోర్టు ధిక్కార చర్యల ముప్పు పొంచి ఉంది. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ సందర్భంగా ఎన్నికల సంఘంలో ఇతర కమిషనర్ల అంగీకారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్.. అదే సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్నీ బేఖాతరు చేశారు. తోటి కమిషనర్లు అభ్యంతరాలు చెబుతున్నా. పట్టించుకోకుండా కోర్టు తీర్పుల్ని ఉల్లంఘించిన వ్యవహారంలో సీఈసీ జ్ఞానేష్ పై కోర్టు ధిక్కార చర్యలకు రంగం సిద్ధమవుతోంది సీఈసీ జ్ఞానేష్ కుమార్ గతంలో సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘించడం ద్వారా కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని, ఆయనపై క్రిమినల్ కోర్టు ధిక్కార చర్యల కోసం పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ అటార్నీ జనరల్ వెంకట రమణిని సుప్రీంకోర్టు లాయర్ బ్రజేష్ సింగ్ కోరారు. తాజాగా ఇండియన్ ఎక్స్ ప్రెస్ పరిశోధనాత్మక కథనంలో పేర్కొన్న విధంగా జ్ఞానేష్.. తోటి కమిషనర్ల కంటే ప్రత్యేకంగా భావిస్తూ, ఏకపక్షంగా తీసుకున్న కోర్టు ధిక్కార నిర్ణయాలపై సమీక్ష అవసరమని బ్రజేష్ సింగ్ తెలిపారు. ఓటర్ల తొలగింపును 'అనిధికారికమైనది, చట్టవిరుద్ధమైనది' అని కమిషనర్ సంధు లిఖితపూర్వకంగా పేర్కొనడం ఎన్నికల సంఘం అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది మామూలుగా లేదు! ఓటర్ల జాబితా ప్రక్రియ పరిమాణం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. ఎస్ఐఆర్ మూడో దశలో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 6.15 కోట్ల మంది ఓటర్లు ముసాయిదా జాబితాల నుంచి మాయమయ్యారు. వీరిలో 4.52 కోట్ల మంది గైర్హాజరైనట్లు, 1.11 కోట్ల మంది మరణించినట్లు, 49.58 లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు వర్గీకరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య 36.08 కోట్ల నుంచి 29.93 కోట్లకు పడిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల జాబితాతో పోలిస్తే ఇది నికరంగా 15.7 శాతం(దాదాపు 5.57 కోట్లు) తగ్గుదలను సూచిస్తోంది. అయితే తొలగించబడిన ప్రతి ఒక్కరూ అనర్హులు కాదని, అభ్యంతరాలు తెలిపి పేర్లను పునరుద్ధరించుకోవడానికి ఈసీ అవకాశం ఇచ్చినప్పటికీ.. పెద్ద ఎత్తున గైర్హాజరుగా వర్గీకరించబడటం అనుమానాలకు తావిస్తోంది. ఈ వివాదం ఇప్పుడు కేవలం ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్యనే కాకుండా, ఓటర్ల మధ్య కూడా కొనసాగుతోంది. వన్ఇండియా నిర్వహించిన ఓ అభిప్రాయ సేకరణలో ఎస్ఐఆర్ ప్రక్రియపై స్థానికులు తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఎన్నికల సంఘంపై నమ్మకం కోల్పోయామని కొందరు చెప్పగా.. మరికొందరు ఎన్నికల సంఘంపై తమ విశ్వాసం కొనసాగుతోందని, నకిలీ, వేరే చోటికి మారిన లేదా ఇతరత్రా అనర్హమైన పేర్లను తొలగించడానికి ఈ సవరణ అవసరమని తాము నమ్ముతున్నామని తెలిపారు. ఆటోడ్రైవర్ రాజన్న మాట్లాడుతూ.. పాత జాబితాలో ఉండి ప్రతిసారీ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తమ కుటుంబంలోని నలుగురు పేర్లు కొత్త జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ పత్రాలు, ఫోటోలతో ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని.. రెక్కాడితే గానీ డొక్కాడని తమలాంటి వారికి ఈ ప్రక్రియ నరకంగా మారిందని వాపోయారు. అలాగే క్యాబ్ డ్రైవర్ నవీర్, మరో వ్యక్తి శంకర్‌లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నా తమ ఓటు హక్కు రద్దవ్వడంతో ఎన్నికల వ్యవస్థపైనే నమ్మకం పోయిందని ఆందోళన చెందారు అయితే ఈ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థించే వారు కూడా లేకపోలేదు. నకిలీ ఓట్లను, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించడానికి ఇటువంటి సవరణలు అవసరమేనని బీజాపూర్?కు చెందిన శివానంద్ అభిప్రాయపడ్డారు. ప్రియ అనే యువతి మాట్లాడుతూ.. ఈ సవరణ అవసరమే అయినప్పటికీ సరైన పద్ధతిలో జరగాలని, బతికి ఉన్న తమ అమ్మమ్మ పేరును తొలగించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో కొనసాగించడం నిర్వహణ లోపానికి నిదర్శనమని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ.. లక్షలాది మంది ఓటు హక్కు కోల్పోవడం రాబోయే ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని.. నిష్పక్షమైన ఓటింగ్ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం వెంటనే పారదర్శక చర్యలు చేపట్టాలని ఓటర్లు కోరుతున్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ దీప్కే డెడ్ లైన్ పెట్టారు. దేశంలో అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీలో మరో విద్యార్థి నిండు ప్రాణం బలైపోయి, విద్యార్థి లోకం నిరసన వ్యక్తం చేస్తోంది. అయితే ఆ విద్యార్థుల ఉద్యమాన్ని అసలు పట్టించుకోని ఈ జెన్ జీ దీప్కే రాజకీయ వివాదంలోకి మాత్రం పరుగెత్తుకు వచ్చేస్తున్నారు. విద్యాసంస్థల్లో ఒత్తిడి, యువత ఆత్మహత్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు గళమెత్తుతుంటే.. కాక్రోచ్ జనతా పార్టీ మాత్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అది దేశద్రోహి అని.. జ్ఞానేష్ కుమార్ భారత ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారు అంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనను వినిపిస్తూ మీడియా ముందుకు వచ్చారు. వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియను కాపాడాలంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, రాబోయే 48 గంటల్లోగా తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలకు దిగుతామని దీప్కే అల్టిమేటం జారీ చేశారు అయితే ఇప్పుడు మళ్లీ.. ఓ కేంద్ర మంత్రిని రాజీనామా చేయించినట్లుగా సీఈసీని రాజీనామా చేయిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

# ఏకపక్ష నిర్ణయాలతో పెత్తనం

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై దేశవ్యాప్తంగా వ్యక్తమైన అభ్యంతరాలు, అనుమానాల్లో నిజం ఉన్నదని రుజువైంది. మొదటి నుంచీ వివాదాస్పదంగా సాగుతున్న సర్ విషయంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఏకపక్ష పోకడలపై ఎన్నికల కమిషనర్లు ఇద్దరు లిఖితపూర్వకంగా తమ అసమ్మతిని, అభ్యంతరాలను తెలిపారని నిరూపిస్తూ ఆంగ్ల దినపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం సంచలనం సృష్టిస్తున్నది. గత పది నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధూ, వివేక్ జోషి తమ భిన్నాభిప్రాయాలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు రాత పూర్వకంగా 14 సార్లు తెలిపినా, వాటిని సీఈసీ ఖాతరు చేయలేదంటే రాజ్యాంగ సంస్థలు ఎంతగా పతమవుతున్నాయో తెలిసిపోతున్నది. సర్ ప్రక్రియలో వివాదాలు పరిష్కరించే చర్యలను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయించి అమలు చేశారనీ ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషీ తమ నోట్‌లో తేల్చిచెప్పారు. ఈ విషయాలు వెల్లడయ్యాక సీఈసీని అరెస్ట్ చేయాలని, అభిశంసించాలని విపక్షాల నేతలు, ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేస్తున్నారు. సర్ ప్రక్రియ అమల్లో సీఈసీ చట్టవ్యతిరేకంగా చర్యలు చేపట్టారని లిఖిత పూర్వకంగా ఎన్నికల కమిషనర్లు చెప్పిన తర్వాత జ్ఞానేశ్ కుమార్ ఏడాది కాలంగా ఎలాంటి రాజ్యాంగ వ్యతిరేక పోకడలకు తెగించారో తెలుస్తున్నది. కేంద్రంలో పాలకపక్షానికి మేలు చేసే స్థాయిలో సీఈసీ పూర్తిగా ఏకపక్షంగా, పెత్తందారీ ధోరణితో వ్యవహరించారని ఆంగ్ల దినపత్రిక కథనం నిరూపించింది. ముగ్గురు సభ్యుల భారత ఎన్నికల కమిషన్‌లో నిర్ణయాలను మెజారిటీ అభిప్రాయం ప్రకారం తీసుకోవాలని చట్టం చెప్తున్నది. ఈ లెక్కన ప్రస్తుత కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినప్పుడు వారిది మెజారిటీ అభిప్రాయంగా పరిగణించాలి. కానీ, సర్‌కు సంబంధించిన ప్రతి కీలక అంశంలోనూ వారి అభిప్రాయాలను, అసమ్మతిని సీఈసీ జ్ఞానేశ్ తుంగలోకి తొక్కి తన ఇష్టప్రకారం ముందుకు సాగారు. అయినా, సర్ విషయంలో భిన్నాభిప్రాయాలున్నా నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయని బుధవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొనడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. తోటి కమిషనర్ల అభిప్రాయాలను పట్టించుకోకుండా జ్ఞానేశ్ కుమార్ శరవేగంతో సర్‌ను ముందుకు ఉరికించడం దారుణమేగాక, రాజ్యాంగ విరుద్ధం కూడా. భిన్నాభిప్రాయాలను ఏకాభిప్రాయంతో తొలగించి ఉత్తర్వులు జారీ చేశారని, సర్ ఆదేశాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయాలని ప్రకటించడం ఆయన దుస్సాహసానికి మచ్చుతునక. ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలు, భిన్నాభిప్రాయాలను ఏ విధంగా తొలగించి, వారిని ఏకాభిప్రాయ సాధనలో భాగం చేసినదీ సీఈసీ వెల్లడించలేదు. వికేంద్రీకరణకు చోటులేకుండా సీఈసీ వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగ, చట్టవిరుద్ధంగా సర్ సాగుతున్నదంటూ ఎప్పటికప్పుడు ఎందరో నిపుణులు, మేధావుల, విపక్షాల నేతలు చెప్తున్న అభ్యంతరాలను ఎన్నికల సంఘం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై లేవనెత్తిన అభ్యంతరాల విషయంలో సుప్రీంకోర్టు కూడా సీఈసీకి అనుకూలంగా చెప్పడంతో జ్ఞానేశ్ కుమార్ ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా



పోయింది. అయితే, ఓటర్ల జాబితా సవరణతోపాటు పౌరుల ఓటు హక్కు కాపాడడానికి ఈసీ దాదాపు 40 కొత్త చర్యలు తీసుకున్నదని ప్రకటించడం ద్వారా ఎన్నికల కమిషన్ తన అపరాధాలను దాచుకునే ప్రయత్నం చేస్తున్నది. ఓటర్ల జాబితాల సవరణ ఎప్పుడు జరిగినా దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య జనాభా నిష్పత్తిలో పెరిగింది. కొన్ని దశాబ్దాలుగా ఇండియాలో చేసిన అనేక ఓటర్ల జాబితాల సవరణలురూపకల్పనలలో తేలిన వాస్త వం ఇది. అయితే, ఇందుకు విరుద్ధంగా ఇప్పటి వరకూ సాగిన సర్ ప్రక్రియలో దాదాపు 13 కోట్ల కు పైగా ఓటర్ల పేర్లు తొలగించడం చట్టవ్యతిరేకమేగాక, ఇది సీఈసీ ఏకపక్ష ధోరణికి నిదర్శనం. భారత ఎన్నికల సంఘాన్ని 1950లో ఏర్పాటు చేసినప్పుడు ఇది ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నాయకత్వంలోని ఏక సభ్య కమిషన్. 1989లో మరో ఇద్దరు కమిషనర్లను నియమించడంతో ముగ్గురు సభ్యుల సంఘం అయింది. 1989 అక్టోబర్ 161990 జనవరి ఒకటి మధ్య ఇలా ముగ్గురు సభ్యులతో కొద్ది నెలలు నడిచింది. అయితే చివరి రోజున ఎన్నికల కమిషనర్ పదవి రద్దు వల్ల మళ్లీ ఈసీఐ ఏక సభ్య సంఘమైంది. పీవీ నరసింహారావు హయాంలో చట్ట సవరణ ఫలితంగా 1993 అక్టోబర్ ఒకటిన ఇద్దరు కమిషనర్ల నియామకంతో ఇది మళ్లీ ముగ్గురు సభ్యుల కమిషన్‌గా మారి అదే తీరున కొనసాగుతున్నది. అప్పట్లో ఎన్నికల ప్రక్రియలో మార్పులు తీసుకొచ్చి, ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు (ఎపిక్) రావడానికి నాటి సీఈసీ టీఎన్ శేషన్ అవసరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. అయితే, ఎన్నికల కమిషనర్ల మాటలను పెడచెవిన పెట్టి శేషన్ విమర్శల పాలయ్యారు. ఆ పరిస్థితుల్లో సీఈసీ నాయకత్వంలో ముగ్గురు కమిషనర్ల ఎన్నికల సంఘం అవసరం ఉన్నదని గుర్తించారు. ఈసీ అనేది మెజారిటీ నిర్ణయం ప్రకారం నడువాలనే చట్టంలోని ప్రధానాంశాన్ని శిరోధార్యంగా పరిగణిస్తున్నారు. ప్రస్తుత సర్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వివాదాల విషయానికి వస్తే మెజారిటీ కమిషనర్ల మాట సాగడం లేదనీ, సీఈసీదే పెత్తనమని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం నిరూపిస్తున్నది. సీఈసీ కనుసన్నల్లో సాగుతున్న అడ్డగోలు సర్ ప్రక్రియ ఫలితంగా వేసవిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన బెంగాల్‌లో 25 లక్షలకు పైగా ప్రజలు ఓటు హక్కు కోల్పోయారు. సర్ పేరుతో అమలు చేస్తున్న అసంబద్ధ నిబంధనల వల్ల బిహార్, బెంగాల్‌లో లక్షలాది మంది నిజమైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో లేకుండా పోయాయి. అవగాహన, అక్షరాస్యత కాస్త తక్కువ ఉన్న దేశంలో సామాన్య ప్రజలను నానా రకాల రుజువులు, ఆధారాలు తీసుకొచ్చి సిసలైన ఓటరుగా నిరూపించుకోవాలని సర్ పేరుతో ఈసీ ఆదేశించడం అన్యాయం. కేంద్రంలో పాలకపక్షానికి అనుకూలంగా కనిపించని ధార్మిక, సామాజిక వర్గాలకు చెందిన కోట్లాది ప్రజలకు ఓటు హక్కు లేకుండా చేయడానికి పన్నిన కుట్రగా ఇప్పుడు సర్ కనిపిస్తున్నది. ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఒక కేంద్ర మంత్రితో కూడిన బృందం ఇప్పుడు చేస్తున్నది. అయితే, కేంద్ర మంత్రికి బదులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలనే నిబంధన లేకుండా చేసిన పార్లమెంట్ చట్ట సవరణ ఫలితంగా పాలకపక్షం చెప్పినట్టు వినే సీఈసీలు వస్తారని ఇప్పుడు స్పష్టమైంది. అనేక విషయాల్లో మనకు ఆదర్శంగా చెప్పుకొనే అత్యంత గొప్ప ప్రజాతంత్ర దేశమైన అమెరికాలో పోలింగ్ రోజున సైతం దేశ పౌరులకు ఓటరుగా నమోదు చేయించుకుని ఓటు వేసే వెసులుబాటు ఉన్నదంటే మన ఎన్నికల వ్యవస్థ ఎంత వెనుకబడి ఉన్నదో అంచనా వేసుకోవచ్చు.

# వికసిత భారతానికి దీన్‌దయాళ్ దారి

భారత రాజకీయ చరిత్రలో కొందరు నాయకులు వారు నిర్వహించిన పదవుల ద్వారా గుర్తుండిపోతారు. మరికొందరు తమ ఆలోచనలు, సిద్ధాంతాలు, జీవన విలువలతో తరతరాలకు మార్గదర్శకులుగా నిలుస్తారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ రెండో కోవకు చెందినవారు.

1916 సెప్టెంబర్ 25న జన్మించిన దీన్‌దయాళ్‌జీ చిన్ననాటి నుంచే అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదురైనా ఆయన ఎక్కడా కుంగిపోలేదు. కష్టాలను అధిగమిస్తూ దేశసేవే తన జీవిత ధ్యేయంగా బతికారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వారా సామాజిక సేవలో ప్రవేశించారు. 1953 నుంచి 1968 వరకు జనసంఘ్‌లో వివిధ కీలక బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేశారు. కేవలం సిద్ధాంతాలను పదేపదే వల్లించడం వల్ల సమాజం మారదు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే అవి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయి. సంఘ్ ఏ కార్యానికి తనను నియమించిందో, దానికే సంపూర్ణంగా అంకితమై పనిచేశారు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం పాశ్చాత్య దేశాల సిద్ధాంతాలను యథాతథంగా అనుసరించకుండా భారతీయ జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయం, సమాజ స్వభావానికి అనుగుణంగా దేశాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాపిటలిజం, కమ్యూనిజం వంటి సిద్ధాంతాల్లోని పరిమితులను అధిగమిస్తూ, వ్యక్తి--సమాజం--ప్రకృతి--పరమాత్మ మధ్య సజీవ సమన్వయాన్ని ప్రతిపాదించిన సమగ్ర భారతీయ ఆలోచనా విధానమే ఏకాత్మ మానవతావాదం.

దీన్‌దయాళ్‌జీ దృష్టిలో అభివృద్ధి అంటే కేవలం సంపద పెరగడం కాదు. మనిషి శరీరం, మనసు, బుద్ధి, ఆత్మ-- అన్ని కోణాల్లో సమగ్రాభివృద్ధి చెందాలి. వ్యక్తి అభివృద్ధి... కుటుంబం, సమాజం, దేశాభివృద్ధితో అనుసంధానమై ఉండాలి. ప్రకృతిని దోచుకోవడం కాదు, ప్రకృతితో సమన్వయంగా జీవించడం ఆయన ఆలోచనలో ముఖ్యమైన అంశం. అందుకే నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం, సామాజిక అసమానతలు, ఆర్థిక అసమతుల్యతల నేపథ్యంలో ఏకాత్మ మానవతావాదం మరింత ప్రాధాన్యంగా మారింది. ఆధునిక సాంకేతికత, ఆర్థిక ప్రగతి అవసరమే. అయితే వాటితో పాటు మానవ గౌరవం, సామాజిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ, భారతీయ విలువలు కూడా ముందుకు సాగాలి.

సమాజంలోని అత్యంత వెనుకబడిన వ్యక్తి అభ్యున్నతి సాధించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణమవుతుందని



దీన్‌దయాళ్‌జీ విశ్వసించారు. అందుకే 'అంత్యోదయ' ఆయన ఆలోచనా విధానంలో అత్యంత కీలకమైన భావనగా నిలిచింది. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు లభించాలి. అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరాలి. ఇదే అంత్యోదయ స్ఫూర్తి. నేడు దేశాభివృద్ధిలో పేదల సంక్షేమం, సామాజిక సాధికారత, స్వావలంబన, మౌలిక సదుపాయాల విస్తరణ, చివరి వ్యక్తికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరడం వంటి అంశాలకు ప్రాధాన్యం లభించడం దీన్‌దయాళ్‌జీ ఆలోచనల సమకాలీనతను తెలియజేస్తోంది.

దీన్‌దయాళ్‌జీ రాజకీయ హుందాతనానికి నిదర్శనాలైన కొన్ని సంఘటనలున్నాయి. 1967లో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు మారుతున్న సమయంలో భిన్న సిద్ధాంతాలకు చెందిన పార్టీలతో కలిసి పనిచేశారు. కమ్యూనిస్టులతో రాజకీయ పోటీ ఉన్నా, వారిని శత్రువులుగా చూడకుండా, ఉన్నతమైన రాజకీయ సంస్కృతిని ప్రదర్శించారు. దీన్‌దయాళ్‌జీ కేవలం సిద్ధాంతకర్త మాత్రమే కాదు. వేలాది కార్యకర్తలకు మనోధైర్యం నింపిన గొప్ప నాయకుడు. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, వాటినే మన బలంగా మార్చుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చేవారు. తాష్కెంట్ ఒప్పందం తరువాత జనసంఘ్ సభలో కార్యకర్తలను సముదాయించిన తీరు ఆయన నాయకత్వంలోని హుందాతనాన్ని, కార్యకర్తల పట్ల ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది.

నేటి రాజకీయ వాతావరణంలో చిన్న విషయాలు కూడా తీవ్ర వివాదాలకు దారితీస్తున్నాయి. కానీ దీన్‌దయాళ్‌జీ కాలంలో రాజకీయ ప్రత్యర్థితో కూడా ఒక నైతిక బాధ్యతతో వ్యవహరించే సంస్కృతి ఉండేది. ఆర్గనైజర్ పత్రికలో ఆనాటి హోం మంత్రి చవాన్‌ను ఉద్దేశించి గాడిద రూపంలో కార్టూన్ వచ్చినప్పుడు ఆ విధంగా కార్టూన్ వేయాల్సింది కాదన్నారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్‌తో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. 1965లో విజయవాడలో జరిగిన భారతీయ జనసంఘ్ జాతీయ మహాసభలో ఏకాత్మ మానవతావాదం అధికారికంగా స్వీకరించిన చారిత్రక వేదికగా ఆ నగరం నిలిచింది. ఆ సిద్ధాంతం ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయవాడలో నిర్వహించే 'పునర్దర్శనం' సమ్మేళనం కేవలం ఒక కార్యక్రమం కాదు. అది ఒక ఆలోచనా పునర్విమర్శ. దేశాభివృద్ధికి నాటి తరం చేసిన ఆలోచనలను నేటి తరానికి పరిచయం చేయడం అవసరం. ఆయన జీవితం, రచనలు, ప్రసంగాలు, రాజకీయ ప్రయాణంపై మరింత లోతైన అధ్యయనం జరగాలి.

నేడు భారతదేశం ప్రపంచంలో ఒక శక్తిమంతమైన దేశంగా ఎదుగుతున్న వేళ, అభివృద్ధి ప్రయాణం భారతీయ మూలాలను మరచిపోకూడదు. ఆర్థిక ప్రగతితో పాటు సామాజిక సమరసత, సాంస్కృతిక ఆత్మవిశ్వాసం, పర్యావరణ పరిరక్షణ, మానవ గౌరవం, స్వావలంబన-- ఇవన్నీ సమానంగా ముందుకు సాగాలి. యువతకు అవకాశాలు, రైతులకు బలం, మహిళలకు సాధికారత, కార్మికులకు గౌరవం, పేదలకు భద్రత, అట్టడుగు వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలి. దేశాభివృద్ధి ఫలాలు ప్రతి వ్యక్తికి చేరాలి. ఇదే దీన్‌దయాళ్‌జీ ప్రతిపాదించిన సమగ్ర అభివృద్ధి భావనకు నిజమైన అర్థం.

1968 ఫిబ్రవరి 11న దీన్‌దయాళ్‌జీ భౌతికంగా మనకు దూరమైనా, ఆయన ఆలోచనలు భారత రాజకీయ, సామాజిక చింతనలో శాశ్వతంగా నిలిచిపోయాయి. ఆయనను జయంతి, వర్ధంతి సందర్భాల్లో స్మరించుకోవడం మాత్రమే సరిపోదు. ఆయన చూపిన మార్గంలో నడవాలి.

# భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

- నేటి యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకం
- ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే, లక్ష్మి
- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న

**నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 25(మన మీ వార్త)**

నిర్మల్, సెప్టెంబర్ 25, 2026: భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం, టి.యు.సి.ఐ. ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్లో, భగత్ సింగ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం. జిల్లా కార్యదర్శి కె,లక్ష్మి.(టి యు సి ఐ)రాష్ట్ర ఉపాధ్యక్షులు కే, రాజన్న లు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పోషించిన పాత్రను కొనియాడారు. చిన్న వయస్సులోనే దేశ ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, ప్రజల పట్ల బాధ్యత, సమాజంలో సమానత్వం కోసం పోరాడే తత్వం భగత్ సింగ్ జీవితం ద్వారా నేటి తరానికి తెలుస్తుందని పేర్కొన్నారు. భగత్ సింగ్ కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, సమాజంలోని అసమానతలు, దోపిడీ, అన్యాయాలపై ఆలోచించిన యువ విప్లవకారుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన రచనలు, ఆలోచనలు యువతలో ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు.




నేటి యువత భగత్ సింగ్ జీవితాన్ని, ఆయన త్యాగాన్ని ఆదర్శంగా తీసుకొని మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకోవాలని, అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించాలని, సమాజంలో సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలను కేవలం జయంతి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జరిగే ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు గంగామణి. లక్ష్మి. విజయ. రుక్మ.తైసిన్. టి యు సి ఐ నాయకులు గంగాధర్. శ్రీనివాస్. దత్తు. ఆశన్న. ముత్యం. బాలాజీ. తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం క్రిష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలి.







- ఆయన మరణానికి రాంకి డంపింగ్ యార్డ్ యజమాన్యం బాధ్యత వహించలి.

**జవాహర్ నగర్, సెప్టెంబర్ 25: (వార్త ప్రతినిధి)**

గబ్బిలాల పేట వైఎస్ ఆర్ నగర్ నివాసి బొల్లం కృష్ణ (37) నిన్న రాత్రి శ్వాసకోశ సమస్యతో మరణించాడు. ఆయన మరణం సహజ మరణం కాదు.
అది ముమ్మాటికీ రాంకి డంపింగ్ యార్డ్ చేసిన పరోక్ష హత్యే. జవహర్ నగర్ రాంకి డంపింగ్ యార్డ్ వలన గాలి మీరు పర్యావరణమంతా కాలుష్య మయమైపోయాయి. ఆ డంపింగ్ యార్డ్ వెదజల్లుతున్న విషవాయువులతో దాని చుట్టూ ఉన్న వివిధ కాలనీలలోని ప్రజలు అర్ధాంతరంగా మరణిస్తూనే ఉన్నారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు.
డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ గడిచిన నాలుగు నెలలుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టింది. డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఇలాంటి అసహజ మరణాలు పరోక్ష హత్యలను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తున్నది. డంపింగ్ యార్డ్ వెదజల్లిన విషపూరిత రసాయనాల వల్లనే 37 ఏండ్లకే బొల్లం కృష్ణ చనిపోవడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం ఆయన మరణంతో వాళ్ల కుటుంబం రోడ్డు మీద పడింది.

ఈ సందర్భంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ నేతలు బొల్లం కృష్ణ భౌతిక కాయాన్ని సందర్శించి బొల్లం కృష్ణ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మరణానికి కారణమైన రాంకి డంపింగ్ యార్డ్ యజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకొని అత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని,పోలీసులను,సంబంధిత అధికారులను. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ,ప్రజా ప్రతినిధులను మీడియా ముఖంగా కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి,ప్రజా కలమండలి జాన్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కోకన్వీర్ గడ్డం సదానందం,టి యు సి ఐ నాయకులు బి ప్రవీణ్,ఐ ఎఫ్ టియు నాయకుడు శివ బాబు,ఏఐ ఫ్ టియు నాయకులు మల్లేష,స్థానిక కార్పొరేటర్ సుబ్రహ్మణ్యం,చైతన్య మహిళా సంఘం నాయకులు జయ,శ్రీదేవి,అల్లూరి సావిత్రి,పి ఓ డబ్ల్యు సునీత,నందమూరి నగర్ వ్యవస్థాపకులు చికెన్ యాదగిరి,శారాధ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు,

# రామంతాపూర్‌లో ఘనంగాపండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

**రామంతాపూర్, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):**

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్‌లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వంగాల సంతోష్ గుప్తా మాట్లాడుతూ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశం కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుడని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఏకాత్మ మానవతావాదం వంటి గొప్ప ఆలోచనా విధానాన్ని ఆయన ప్రతిపాదించారని పేర్కొన్నారు. దేశ సేవ,



సమాజ సేవ పట్ల దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చూపిన అంకితభావం, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో



పాటు, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంతోష్ గుప్తా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, చంద్రమౌళి, దర్శనల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, రామబ్రహ్మం, తమ్మలి రవి, పర్వతాలు, సురేష్, అనిల్, మహిళా నాయకురాలు సువర్ణ షిండే, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకొని.. ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎస్ఐ ముప్పు సురేష్, సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్

**చిట్యాల సెప్టెంబర్ 24 (మీవార్త)**

చదువుకున్న చదువుల ద్వారా కొలువులు రాలేదని కృంగిపోతు..యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా..ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకొని.. ఆర్థికంగా అభివృద్ధి చెంది..కుటుంబ జీవనం సజావుగా సాగేలా చేసుకుని..సమాజంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్, సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు యువతకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మన తెలంగాణ మండల రిపోర్టర్ వేముల కిరణ్ గౌడ్ ఏర్పాటు చేసిన బిర్యానీ సెంటర్ పాయింట్ ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ కొలువులు రావడం కష్టతరంగా మారిందని, ప్రభుత్వ ఉద్యోగాలు రాలేదనే మనస్థాపనతో అనేకమంది యువకులు చెడు వ్యసనాలకు బానిసలై, కుటుంబ ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తున్నారని, యువత మద్యం, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా..ఉపాధి మార్గాలను ఎంచుకొని..కన్న తల్లిదండ్రులకు, తన భార్య పిల్లలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను తన భుజస్కందాలపై పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్క యువత ఏదో ఒక ఉపాధి మార్గాన్ని ఎంచుకొని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తే..దేశ భవిష్యత్తు ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-



కోటేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పూర్ణచందర్ రావు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ క్యాతరాజు రమేష్, గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు బత్తిని రమేష్ గౌడ్, యాదవ సంఘం సొసైటీ అధ్యక్షుడు యాదండ్ల మొండయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలోడ్రై డే ఫ్రైడే

**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 25(మన మీ వార్త)**



మండలంలోని ధర్మారం గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం అనేది మన ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, దోమల వ్యాప్తిని అరికట్టడానికి నిర్వహించే ఒక ముఖ్యమైన ఆరోగ్య చైతన్య కార్యక్రమం. అని హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నటరాజ్ గౌడ్ తెలుపుతూ దీని ముఖ్య ఉద్దేశం మరియు, ఆవశ్యకత
వారంలో ఒక రోజు (శుక్రవారం) నిల్వ ఉన్న నీటిని పారబోసి, నీటి పాత్రలను ఆరబెట్టడం ద్వారా దోమల ఉత్పత్తిని ప్రాథమిక దశలోనే అరికట్టడం. దోమ గుడ్డు నుండి పూర్తి స్థాయి దోమగా మారడానికి సుమారు 7 నుండి 10 రోజుల సమయం పడుతుంది. కాబట్టి వారానికి ఒకసారి నీటి నిల్వలను ఖాళీ చేసి ఆరబెడితే దోమల లార్వాలు నశింప చేయవచ్చు అని ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్ కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు వనజ, కళ్యాణి, పంచాయతీ సెక్రటరీ మేఘనా రెడ్డి, ఆశ మరియు అంగన్వాడి కార్యకర్త నవనీత, శ్రీ గీత పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ





**చిట్యాల సెప్టెంబర్ 25 మీవార్త**

మండలంలోని చల్లగరిగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి. తల్లి గారు రాధమ్మ ఇటీవల మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం రోజున వారి గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి . అనంతరం జడలు పేట గ్రామానికి చెందిన ఓద్దుల కొమరారెడ్డి మృతి చెందాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినమాజీ ఎమ్మెల్యే గండ్ర వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్. పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి. సొసైటీ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ బాబు. మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు. ఏరుకొండ రాజేందర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్, చిల్కానగర్‌లో పలు గణేష్ మండపాలను సందర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్, చిల్కానగర్ డివిజన్లలో పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి -- గాంధీ బొమ్మ, పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వీజీ= ఫ్రెండ్స్ అసోసియేషన్, చిల్కానగర్ డివిజన్ అమర్ సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. గణపతికి పూజలు నిర్వహించి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండపాల వద్దకు వచ్చిన పరమేశ్వర్ రెడ్డికి నిర్వాహకులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆయా మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలు శాంతియుతంగా, భక్తి భావంతో ఉత్సవాలను నిర్వహించాలని పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, స్థానిక నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోషణే లక్ష్యంగా... సేవే సంకల్పంగా..

## మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు

**అంగన్వాడి కేంద్రాలలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహణ.**

**తుగ్గలి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌరవ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సేవా సంకల్ప అభియాన్ కింద అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గర్భవతులు,బాలింతలు, హక్కుదారులకు పోషణ ఆరోగ్యం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు,గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారాల గురించి,వారి కొరకు అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న పోషక పదార్థాల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.అదేవిధంగా మోడీ 25 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,ఓబీసీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంపల్లి రంగయ్య లు అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పథకాల గురించి వారు వివరించారు.

## వరంగల్ విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

-తెలంగాణ ఆత్మగౌరవం కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన మహనీయుడికి ఇదే సముచిత గౌరవం

-27న జరగబోయే బాపూజీ జయంతి సందర్భంగా సీఎం ప్రకటన చేయాలి

-పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్



భూపాలపల్లి సెప్టెంబర్ 24 (మీవార్త)

తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టాలని పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన బాపూజీ సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా కొండా లక్ష్మణ్ బాపూజీ విమానాశ్రయంగా నామకరణం చేయాలని కోరారు. ఈ నెల 27న బాపూజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలు, తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా బాపూజీ చాటిచెప్పారన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. తెలంగాణ సమాజానికి కాకుండా ఆయన సేవలు పద్మశాలి సమాజానికి గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభిస్తుందన్నారు.

## నాచారంలో పలు వినాయక మండపాలను సందర్శించిన పోతగాని గోపాల్ గౌడ్

నాచారం, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):







నాచారం డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ శుక్రవారం సందర్శించారు. నేతాజీ యూత్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు మండపాన్ని సందర్శించిన గోపాల్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రకుంటలోని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్, శివాజీ యువసేన, ఎల్‌బీఎస్ యువసేన, మింద్రాల స్వామి తదితర వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులతో మాట్లాడి గణేష్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు గందమల్ల గోపి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జవాజీ శ్రీధర్ రెడ్డి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, మంజులవాణితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిలో గణేష్ విగ్రహాల నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలి



(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

గోదావరిలో గణేష్ విగ్రహాల నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. నందిపేట్ మండలం ఉమ్మెడ బ్రిడ్జి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు.

**భద్రతాచర్యలపై సిబ్బందికి సూచనలు..**

ఈ సందర్భంగా గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా భారీ గణేష్ విగ్రహాలను గోదావరి నీటిలో నిమజ్జనం చేసే సమయంలో నిర్వాహకులు, భక్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎవరూ ప్రమాదకరంగా నీటిలోకి వెళ్లకుండా చూడాలని, పోలీస్ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# హబ్సిగూడ గణనాథుడి సేవలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

--- నవ కార్ గోల్డ్ వరల్డ్,అరిహంత్ ఫ్యాషన్ వరల్డ్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు -- 5 వేల మందికి అన్నప్రసాద వితరణ






హబ్సిగూడ, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):

హబ్సిగూడ ప్రధాన రహదారిపై ఉన్న నవకార్ గోల్డ్ వరల్డ్, అరిహంత్ ఫ్యాషన్ వరల్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా మండపం వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా మండపం పరిసర ప్రాంతాల్లో భక్తులతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి ఉప్పల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రె కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మేకల మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు ఉప్పల్ బద్రీనాథ్ గౌడ్, బజారు కృష్ణ గౌడ్, బజారు మురళీకృష్ణ గౌడ్ కోల రవికుమార్ గౌడ్, నేర్దం భాస్కర్ గౌడ్, గూడూరు రమేష్ గౌడ్, పిల్లి నాగరాజు, సోమిరెడ్డి సిహెచ్ లక్ష్మీనారాయణ, కైలాసపతి గౌడ్ లతోపాటు వివిధ పార్టీల నాయకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాచారం హెచ్‌ఎంటీ నగర్‌లో ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

- మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో

నాచారం, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):




అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతాలను ప్రతిపాదించిన మహనీయుడు, సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, భారతీయ జనతా పార్టీకి పటిష్టమైన పునాదులు వేసిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలను నాచారం హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ పరిధిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి, సమాజానికి అందించిన సేవలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. దేశ అభ్యున్నతికి అంత్యోదయ భావనతో పాటు ఏకాత్మ మానవవాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ స్వామి, శేఖర్ గుప్తా, సైదా చారి, వేణుగోపాల్, లక్ష్మారెడ్డి, క్రాంతికుమార్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులా వాణి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# దేవేందర్ నగర్ హిందూ స్మశాన వాటికను పట్టించుకునే నాథుడు లేడా

- అంత్యక్రియలు ముగిసిన తర్వాత కాళ్లు చేతులు కడుక్కుందామన్నా బొట్టు నీరు లేక బంధువులు ఆవేదన

- పండుగలకు లక్షలు ఖర్చు చేస్తూ గుళ్లకు కోట్ల రూపాయల నిధులు ఇచ్చే పెద్దలు హిందూ స్మశాన వాటికలను ఎందుకు పట్టించుకోరు....





బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 25 (మన మీ వార్త)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ హిందూ స్మశానవాటికలో కనీస వసతులు కరువై ప్రజలు అల్లాడి పోతున్నారు. గత రెండు నెలలుగా స్మశానవాటికలో చుక్క నీరు కూడా లేకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే బంధువులు, మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా దేవేందర్ నగర్ కాలనీకి చెందిన పారిపెల్లి సోమయ్య అకాల మరణం చెందడంతో, ఆయన అంత్యక్రియలను గురువారం సాయంత్రం స్థానిక స్మశానవాటికలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాటికాపరితో సహా అక్కడికి వచ్చిన ప్రజలను విచారించగా, అధికారుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చాయి. అంత్యక్రియలు ముగిసిన తర్వాత కాళ్ళు, చేతులు కడుక్కుందామన్నా బొట్టు నీరు లేక, వచ్చిన బంధువులు ఆవేదనతో వెనుదిరిగారు.

**అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వం:**



పాతికేళ్లుగా ఇక్కడే నివాసముంటూ, ప్రభుత్వానికి సక్రమంగా పన్నులు చెల్లిస్తూ, నాయకులను గెలిపిస్తున్న ఓటర్లకు చివరికి మరణించిన తర్వాత కూడా సరైన మౌలిక వసతులు దక్కకపోవడం శోచనీయం. ఈ సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు మండిపడుతున్నారు. మేధావులు, హిందూ సంఘాలు ఏమైనట్లు? "బ్రతికినంత కాలం హిందూ సాంప్రదాయాలు, ధర్మం గురించి మాట్లాడే మేధావులు, సంఘాల నాయకులు ఇప్పుడు ఎక్కడ?" అని పలువురు ఘాటుగా ప్రశ్నించారు. పండుగలకు లక్షలు ఖర్చు చేస్తూ, గుళ్లకు కోట్ల రూపాయల నిధులు ఇచ్చే పెద్దలు.. హిందూ స్మశానవాటికల నిర్వహణను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మతం, సాంప్రదాయాలు మనిషి బ్రతికున్నంత వరకేనా అని ప్రశ్నిస్తున్నారు.

**రూపురేఖలు మారిన స్మశానవాటిక :** గతంలో మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో, అనాటి బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఈ దేవేందర్ నగర్ స్మశానవాటికను ఎంతో అభివృద్ధి చేసి, అవార్డులు కూడా సాధించారు. కానీ, నేడు అది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. నీటి కొరతే కాకుండా, స్మశానవాటిక అంతా పిచ్చిగడ్డి, పొదలతో నిండిపోయి భయంకరంగా తయారైంది. రాబడి వచ్చే చోటే నిధులు కేటాయిస్తూ, పన్నులు కట్టే సామాన్య ప్రజల కనీస అవసరాలను మున్సిపల్ అధికారులు విస్మరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే నీటి సదుపాయం పునరుద్ధరించి ,దేవేందర్ నగర్ స్మశానవాటికను శుభ్రం చేసి అభివృద్ధి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

కాసిపేట, సెప్టెంబర్ 25: (మన మీ వార్త మండల ప్రతినిధి)



కాసిపేట మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ సోనాపూర్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ అర్క మహేందర్, ఉపసర్పంచ్ కోర్వేత శంకర్ విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జసింత, ఉపాధ్యాయురాలు ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ను అభిశంసించి తిరాల్సిందే



(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

భారతీయ ఎన్నికల సంఘం చీఫ్ విగ్నేష్ కుమార్ బిజేపి తొత్తుగా పనిచేస్తున్నారని, ఎలక్షన్ కమిషనర్ల అభిప్రాయాలను పట్టించుకోని అతడిని చట్ట సభల్లో అభిశంసించి తీరాల్సిందే అని పీసీసీ చీఫ్ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విలేఖరులతో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ... దేశంలో అర్హులైన ఓట్లు పది సార్లు ఓట్లు వేసిన వారికి కూడా ఎస్ఐఆర్ నోటీసులు ఇవ్వడం ఏమిటన్నారు. అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగించే విధంగా విధి విధానాలు రూపొందించడంలో 15 సార్లు ఎక్కువగా తోటి కమిషనర్ లు వ్యతిరేకించిన వాటిని అమలు చేయడం దారుణం అన్నారు. దేశంలో ఒక అత్యున్నత స్వతంత్ర సంస్థ అధిపతి అధికార బీజేపీకి అనుకులంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధి , ప్రియాంక గాంధీ అన్నట్టుగా ఎలక్షన్ కమీషన్ చీఫ్ ను పదవి నుంచి తప్పించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐసీసీ ఆదేశాల మేరకు సోమవారం హైదరాబాద్ లో, జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పై సుప్రీం తీర్పును గౌరవిస్తున్నాం...**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తాం అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఖైరతబాద్ ఉప ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థి విషయంలో పార్టి నిర్ణయిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పార్టీ మారిన మిగిలిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు దానం నాగేందర్ అనర్హత కేసు కంటే భిన్నమైనది అన్నారు.

## రాష్ట్రంలోనే ప్రత్యేకం..
## ఇందూరు వినాయకుడి శోభాయాత్ర

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 25, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



రాష్ట్ర రాజధాని తర్వాత ఇందూరులోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందని, ఎంతో ఘన చరిత్ర ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని దుబ్బ చౌరస్తాలో శుక్రవారం రథయాత్రను ప్రారంభించారు.

**21 జతల ఎడ్లతో అంగరంగ వైభవంగా..**

ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో ఐక్యత కోసం బాలగంగాధర్ తిలక్ ఇచ్చిన పిలుపుమేరకు ఇందూరులోనూ వినాయకుడి రథయాత్ర ప్రారంభించారని గుర్తు చేశారు. 21 జతల ఎడ్లతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ముందుకు సాగుతుందన్నారు. యువత భక్తిమార్గంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు ఇందూరు యువతే నిదర్శనమన్నారు. వందేళ్లుగా రథం శోభాయాత్ర సాంప్రదాయం కొనసాగుతుందన్నారు. ప్రధానంగా నగరంలోని పలు కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు శోభాయాత్ర ఆధ్యాంతం సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉప్పల్ బగాయత్‌లో ఘనంగా గణేశ్ లడ్డూ వేలంపాట

## 11 కిలోల లడ్డూ రూ.3.17 లక్షలకు సొంతం చేసుకున్న పద్మజ శ్రీనివాస్



ఉప్పల్ సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):



ఉప్పల్ బగాయత్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పదకొండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న శ్రీ గణేశ్ స్వామివారి 11 కిలోల లడ్డూ వేలంపాట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేలంపాట ఉత్సాహంగా సాగింది. వేలంపాటలో బీఎంఆర్ అపార్ట్‌మెంట్, ఉప్పల్ బగాయత్‌కు చెందిన శ్రీమతి పద్మజ శ్రీనివాస్ రూ.3,17,000లకు 11 కిలోల గణేశ్ లడ్డూను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా ఆరెంజ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన శ్రీమతి సుమిత సచిత్ స్వామివారి పైసల హారం (నోట్ల కట్టల హారం)ను రూ.30,000లకు సొంతం చేసుకున్నారు. మేకల ఐశ్వర్ రెడ్డి స్వామివారి పంచలు, కండువాలను రూ.13,000లకు వేలంపాటలో దక్కించుకున్నారు. వేలంపాటలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు, స్థానికులకు ఉప్పల్ బగాయత్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గణేశ్ స్వామివారి సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.

# నవకార్ గోల్డ్ షాప్ అన్నదాన కార్యక్రమంలో కంది శ్రవణ్ కుమార్ రెడ్డి







---ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

హబ్సిగూడ, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):

హబ్సిగూడ మెయిన్ రోడ్డులోని ప్రముఖ జ్యువలరీ సంస్థ నవకార్ గోల్డ్ షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. నవకార్ గోల్డ్ షాప్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మరియు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని నవకార్ గోల్డ్ షాప్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంది శ్రవణ్ కుమార్ రెడ్డికి నవకార్ గోల్డ్ షాప్ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.అనంతరం ముఖ్య అతిథులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజల్లో సేవాభావాన్ని మరింత పెంపొందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, లక్ష్మీ నారాయణతో పాటు నవకార్ గోల్డ్ షాప్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన నిర్వహించాలి

- ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలి
- పోరుబాటతో పలు ఉద్యమాలను చేపడతాం
- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

భూపాలపల్లి సెప్టెంబర్ 24 (మీవార్త)

దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కల (జనగణన) సేకరణలో ఓబీసీలకు ప్రత్యేక కాలం చేర్చి బీసీ కులగణన చేసే వరకు తమ పోరాటం ఆగదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ జనాభాలో 52 శాతం పైగా ఉన్న బీసీలపై మొసలి కన్నీరు కార్చే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. జనగణనలో కులగణన చేపట్టకపోవడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. పేరుకే ఓబీసీ ప్రధాని తప్ప బీసీలకు ఒరిగింది శూన్యమని దుయ్యబట్టారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఓబీసీ కాలం పెట్టాలని చేసిన తీర్మానంపై బీజేపీ శాసనసభ పక్ష నేతలు వ్యతిరేకంగా వ్యవహరించి వాకౌట్ చేయడాన్ని బీసీ ద్రోహంగా మహేందర్ గౌడ్ అభివర్ణించారు. బీసీ కులగణన సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ



అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో 'గల్లీ నుండి ఢిల్లీ వరకు' పోరుబాటతో పలు ఉద్యమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందులో భాగంగా అక్టోబర్ 4న పాలమూరు నుంచి "బీసీ కులగణన గర్జన" కార్యక్రమాన్ని చేపట్టి, అక్టోబర్ 8న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో పాటు మేధావులు, ప్రొఫెసర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి జనగణనలో ఓబీసీ కాలంను చేర్చాలని, లేకుంటే దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. బీసీలంతా ఐక్యతతో ముందుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు ఆదర్శనీయం

రామంతపూర్, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):





పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం, సమాజం పట్ల పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపిన అంకితభావం, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఓబీసీ అధ్యక్షులు వేముల తిరుపతయ్య, జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి నారాయణదాసు, దామోదర కామేశ్వరరావు, సంకోరి కుమారస్వామి, కల్మకల లింగం, వీణతో పాటు అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'అంత్యోదయ' భావన సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే గొప్ప ఆలోచనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం, అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశం, సమాజం కోసం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బండారు శ్రీవాణి వెంకట్రావు పిలుపునిచ్చారు. ప్రజాసేవను మరింత విస్తృతం చేస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలవడం ద్వారా ఆయన ఆశయాలకు నిజమైన నివాళి అర్పించవచ్చని అన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన సీఎంఓ కార్యాలయ ఉన్నతాధికారులు





మన మీ వార్త సెప్టెంబర్ 25
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రవాణా, రోడ్లు, భవనాల శాఖ వికాస్ రాజ్, సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, సీఎంవో కార్యదర్శి కె. మాణిక్ రాజ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు ఆసుపత్రి నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, వివిధ విభాగాల నిర్మాణం, మౌలిక వసతులు, విద్యుత్, నీటి సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను, చేపట్టాల్సిన పనులను ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గార్లు ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించేందుకు వచ్చిన సీఎంవో స్వాగతం జిల్లా కలెక్టర్





వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించేందుకు వచ్చిన సీఎంఓ ఉన్నతాధికారులకు ఎన్ఐటి వరంగల్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

## వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించేందుకు వచ్చిన అధికారులకు బల్దియా కమిషనర్ స్వాగతం పలికారు.

మన మీ వార్త సెప్టెంబర్ 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





శుక్రవారం నగరానికి విచ్చేసిన రోడ్లు భవనాలు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, తదితర ఉన్నతాధికారులకు ఎన్ఐటీ అతిథి గృహంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

# దేవుణ్ణి రాజకీయాలకు ఎమ్మెల్యే
# కౌశిక్ రెడ్డి వాడుకోవడం సిగ్గుచేటు..!





**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 25**

గణేష్ నిమజ్జనంను తన రాజకీయాలకు వాడుకోవడం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిమజ్జనం జరిగిన తీరు బాధాకరం అని కౌశిక్ రెడ్డి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. గత తెరాస ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా హుజురాబాద్ లోని ఎస్సారెస్పీ కాలువ వద్ద దీనికన్నా అధ్వానంగా నిర్వహించింది ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని, అందుకే నీరు లేకపోయినా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారన్నారు.హుజురాబాద్ కి ఎమ్మెల్యేవ కెసిఆర్, కేటీఆర్ కు పాలేరువ అని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేటీఆర్, కెసిఆర్ తో ఊరేగడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయ్యింది అని అన్నారు. గణేష్ నిర్వాహకులు చందాలు అడుగుతారని హుజురాబాద్ నియోజవర్గానికి రాకుండా, నిమజ్జన ఏర్పాట్లపై దగ్గరుండి చూసుకోవలసిన కౌశిక్ రెడ్డి తప్పించుకుని తిరిగిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిమజ్జనంపై మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. మహిళ మున్సిపల్ చైర్మన్ గతానికంటే గొప్పగా హుజురాబాద్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారనీ, ఈ విషయం పట్టణ ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. భక్తినీ అడ్డు పెట్టుకొని మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. ఎథిక్స్ కమిటీ ముందు తన సభ్యత్వం పోతుందని ముందే పసిగట్టి అసందర్భంగా ఓట్ల గురించి చిల్లర రాజకీయాలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో ఒక్క వినాయకున్ని అయినా దర్శనం చేసుకున్నావా.. ఎందుకోసం నీ కడుపు రగులుతుంది.? అని కౌశిక్ రెడ్డిని నిలదీశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంత్రులు, అధికారులతో మాట్లాడి చేసిన అభివృద్ధి పనులను నేను చేసిన అని చెప్పుకొని కౌశిక్ రెడ్డి తిరుగుతున్నాడు తప్ప తన సొంతంగా ఎలాంటి అభివృద్ధి పని చేసింది లేదన్నారు. చిల్లర మాటలు మాట్లాడి రాజకీయం చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. దేవుణ్ణి అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదు.. అని హితవు పలికారు. త్వరలోనే హుజురాబాద్ కు బై ఎలక్షన్ వస్తే కౌశిక్ రెడ్డికి ప్రజలే ఓటుతో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల వెంకట్, పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, మొలుగు రాధ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు సందీప్, మైనారిటీ నాయకులు ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో ఘనంగా గణేష్
# నవరాత్రి ఉత్సవాలు: ఘనంగా మహా అన్నదానం

- ఆదివారం 300 మంది కళాకారులతో భారీ శోభాయాత్ర, నిమజ్జనం
- హాజరుకానున్న ప్రముఖ గాయని మధుప్రియ
- అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ వెల్లడి

**పటాన్ చేరు సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**





సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్, ఓల్డ్ విలేజ్‌లో ఎన్.ఎన్.జి (బీచీ+) యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మిత్రుడు, ఎన్నార్ ఇన్‌ఫ్రా అధినేత రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమైన ఈ అన్నదానంలో సుమారు 6 వేల మందికి పైగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు, కాలనీవాసులకు నందారం నరసింహా గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కన్నులపండువగా నిమజ్జనోత్సవం ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి స్వామివారి మహా శోభాయాత్ర, నిమజ్జన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నరసింహా గౌడ్ తెలిపారు. ఈ శోభాయాత్రలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే 300 మందికి పైగా కళాకారులతో ప్రత్యేక ప్రదర్శనలు, కోలాటాలు, అఘోరాల విన్యాసాలు, వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రముఖ తెలంగాణ గాయని మధుప్రియ ఆటపాటలతో ప్రత్యేక ఆర్కెస్ట్రా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్, విద్యుత్ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. బీరంగూడ, అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల ప్రజలు, కాలనీవాసులు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ జి యువసేన సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్‌పై అహంకార వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానించడమే:

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ

**పటాన్ చేరు సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్ నేపథ్యం లో అసెంబ్లీ ఆవరణలో రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీవ్ర అనుచిత వ్యాఖ్యలుచేయడాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సభాపతి స్థానంలో ఉన్న ఒక దళిత నాయకుడిని ఉద్దేశించి ఇష్టారీతిగా మాట్లాడటం బీఆర్ఎస్ పార్టీకున్న దళిత వ్యతిరేక భావజాలానికి, అహంకారానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ విలువలను బీఆర్ఎస్ నేతలు కించపరుస్తున్నారని విమర్శించారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు దళిత సమాజానికి తాతా మధు, బీఆర్ఎస్ అధినాయకత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.సభాపతి గౌరవాన్ని దిగజార్చేలా అసెంబ్లీ ప్రాంగణంల వ్యవహరించిన ఎమ్మెల్సీ తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.దళిత వర్గానికి చెందిన నాయకుడు అత్యున్నత స్థానంలో ఉండటం ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, దళిత బహుజన సంఘాల భాగస్వామ్యంతో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని బాలమురళి కృష్ణ హెచ్చరించారు.



## రోహన్ జన్మదిన వేడుకలు

**పటాన్ చేరు సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**

బీరంగూడ డివిజన్ పరిధిలో రోహన్ జన్మదిన వేడుకలు. హాజరైన షికారి రవి. యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# 211 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత

**సూర్యాపేట**



కోదాడ పట్టణ పరిధిలోని 211 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎనిమిదో వార్డులో ఇండ్లు మంజూరైన భూక్య శాంతి, భూక్య నాగమణి, భూక్య రమణమ్మ, చలిగంటి నాగలక్ష్మి కొమ్మూరు లావణ్య, మాలోతు ప్రమీల లకు వార్డు కౌన్సిలర్ ఉదయశ్రీ హరిప్రసాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




బోడుప్పల్ రాజీవ్ నగర్ కాలనీ బాల్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం 31,100 / కు దక్కించుకున్న జి కోటేశ్వరరావు కృష్ణ కుమారి దంపతులు

## విషం తాగి యువతి మృతి

**కాసిపేట, సెప్టెంబరు 25:(మన మీ వార్త మండల ప్రతినిధి)**



దభర్త మరో మహిళతో నృత్యం చేయడాన్ని చూసి మనస్తాపానికి గురైన ఓ యువతి విషం తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన కాసిపేట మండలం సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దొడ్డిగూడలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దొడ్డిగూడకు చెందిన రాయి సిడం సంధ్య (23) . ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య ఆమె విషం తాగింది. కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాలలోని మెడికేర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శు క్రవారం ఉదయం 5 గంటలకు మృతి చెందింది. గణేశ్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా తన భర్త మరో మహిళతో నృత్యం చేయడాన్ని చూసి మనస్తాపానికి గురై సంధ్య ఈ చర్యకు పాల్పడినట్లు మృతురాలి సోదరుడు చాహాకటి నాగేశ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వరూప్ నగర్లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**--రూ.75 వేలకే గణేష్ లడ్డు సొంతం చేసుకున్న ప్రశాంత్--నిహారిక దంపతులు**

**ఉప్పల్, సెప్టెంబర్ 25 ( మన మీ వార్త):**



ఉప్పల్‌లోని స్వరూప్ నగర్‌లో గల ఎల్‌వీఆర్ బాలాజీ నీలాద్రి అపార్ట్‌మెంట్స్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు వేద మంత్రోచ్చారణలు, భజనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అపార్ట్‌మెంట్ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేష్ లడ్డు వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని పోటాపోటీగా వేలం పాడారు. చివరకు ప్రశాంత్--నిహారిక దంపతులు రూ.75,000కు గణేష్ లడ్డును సొంతం చేసుకున్నారు.

లడ్డు వేలంపాటలో విజేతగా నిలిచిన ప్రశాంత్--నిహారిక దంపతులకు గణపతి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్థానిక నివాసితులు, భక్తులు ఆకాంక్షించారు.ఎల్‌వీఆర్ బాలాజీ నీలాద్రి అపార్ట్‌మెంట్స్‌లో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి భావనలతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## జర్నలిస్ట్ వనం భాస్కర్ కు ఘన నివాళి అర్పించిన జర్నలిస్టులు.

**మన మీ వార్త సెప్టెంబర్ 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ మృతదేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వనం



భాస్కర్ కుటుంబానికి ప్రెస్ క్లబ్ నుండి 25,000/- రూపాయలు సాయం అందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కూడా ఆ కుటుంబానికి క్లబ్ నుండి 20వేల ఆర్థిక సాయం అందించడం జరిగింది. భాస్కర్ మృతి దురదృష్టకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. నివాళులర్పించిన వారిలో TUWJ(H)143 వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్, TUWJ-IJU వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యులు ఎండి నయాంపాషా, కమటం వేణు గోపాల్, సీనియర్ జర్నలిస్టులు దాసరి శ్రీనివాస్, అడుప మహేష్, జన్ను స్వామి, కందుల శ్రీధర్, పెరుమాండ్ల మధు, బండి రవి, మోహన్, చినబాబు, నీలం శివ, ఉమాశంకర్, పాషా, అక్రం, రాజేశ్, శ్యాం, గంగరాజు, కృష్ణాకర్, సాయి, తదితరులు ఉన్నారు.



## రుద్రవరంలో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు.

**రుద్రవరం.** మండల కేంద్రం రుద్రవరంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజస్విరి మాట్లాడుతూఅంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వ తేదీ వరకు నిర్వహించే అంగనవాడి ఉత్సవాల భాగంగాఅంగన్వాడీలో చేసే సేవల గురించి తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రోటీన్స్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. అనంతరం ఆటల పోటీలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి తల్లులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న ఆహార పదార్థాల గురించి కిట్ల గురించి తల్లులు అంగన్వాడి సెంటర్లో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రసీదా బేగం, హెల్త్ సిబ్బంది, ఆయా కేంద్రాల టీచర్లు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## పోషణే లక్ష్యంగా... సేవే సంకల్పంగా..

## మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు

**అంగన్వాడి కేంద్రాలలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహణ.**

**తుగ్గలి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌరవ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సేవా సంకల్ప అభియాన్ కింద అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గర్భవతులు,బాలింతలు, హక్కుదారులకు పోషణ ఆరోగ్యం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు,గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారాల గురించి,వారి కొరకు అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న పోషక పదార్థాల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.అదేవిధంగా మోడీ 25 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,ఓబీసీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంపల్లి రంగయ్య లు అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పథకాల గురించి వారు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, రంజాని,జయలక్ష్మి, కాంతమ్మ, మహిళా పోలీస్ లక్ష్మి,ఏఎన్ఎం పద్మావతి,అంగన్వాడి ఆయా భాగ్యమ్మ,ఆశా వర్కర్లు షకీనా, నాగమణి,ఆనందమ్మ,ఎస్తేరమ్మ, గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య పరిరక్షణకు

## ఆల్బెండజోల్ దోహదం చేస్తాయి..

**డాక్టర్ నాగశ్రీజా రెడ్డి.**

**రుద్రవరం.** చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక్తహీనత పోషకాహార లోపాలు ఏర్పడి వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం చేస్తాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగశ్రీజారెడ్డి , డాక్టర్,ధరణి కుమార్ అన్నారు.శుక్రవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొరకు ప్రతి 6 నెలలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు. నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతి గోళ్లు చిన్నవిగా కట్ చేసుకోవాలని, ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాదన్నారు. బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. అలాగే ఆలమూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలులోని 1775 మంది పిల్లలకుగాను 1690 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ రసూల్,మల్లేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

**రంగారెడ్డి :** శేరిలింగంపల్లి గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా కొనసాగాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనూ గణనాథుల నిమజ్జనానికి భక్తులు భారీగా తరలించారు. లింగంపల్లి, చందానగర్, తారానగర్, మియాపూర్, ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో యువత, భక్తులు ఉత్సాహంగా గణపయ్యకు వీడ్కోలు పలికారు. వినాయక విగ్రహాల ఊరేగింపుతో ప్రధాన రహదారులు సందడిగా మారాయి. భక్తుల భక్తిశ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా డాన్సలు చేస్తూ డిజె పాటల మార్మోగుతున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గణపతి బప్పా మోరియా? వచ్చే ఏడాది త్వరగా రా" అంటూ భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. .

## వీఆర్ఏల సమస్యల

## పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శన

**రుద్రవరం.** మండల కేంద్రమైన రుద్రవరం లోని తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం 10వ రోజు తహాశీల్దార్ కార్యాలయం దగ్గర సహాయ నిరాకరణ ఉద్యమ దీక్షలో పాల్గొన్న వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు దీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. సమ్మె దీక్ష చేపట్టి 10 రోజులు అవుతున్న ప్రభుత్వ నుండి ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులను గుర్తించి తమకు సంబంధించిన సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## చేతి వృత్తుదారులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి.....

**తోలేటి శ్రీకాంత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేతువృత్తలు విభాగం రాష్ట్ర అధ్యక్షులు**

**తాడేపల్లిగూడెం:** తాడేపల్లిగూడెం డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోరాడి సాధించుకోవాలని అన్నారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా విశ్వబ్రాహ్మణుల కుల వృత్తులైన స్వర్ణకార, వడ్రంగి, కంచర, కమ్మర, శిల్పి వృత్తిదారులందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు చేతి వృత్తిదారులు పనులు లేక నిత్యావసర వస్తువులు విపరీతంగా పెరిగిపోయి అల్లాడుతున్నారని అన్నారు వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురజాడ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం సమావేశం జరిగిందని రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో విశ్వబ్రాహ్మణుల చైతన్యపరిచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేస్తానని అన్నారు

# హనుమకొండ తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

- పకడ్బందీ ప్రణాళికతో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలి
- గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**మన మీ వార్త సెప్టెంబర్ 25 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎల్ నినో సన్నద్ధత, విబిజి రాంజీ, ఆర్డబ్ల్యూఎస్, హ్యామ్ రోడ్స్ పై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం తాగునీటి సరఫరాకు అధికారులు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, పకడ్బందీ ప్రణాళికతో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎల్ నినో సన్నద్ధత, విబిజి రాంజీ, ఆర్డబ్ల్యూఎస్, హ్యామ్ రోడ్స్ పై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సీతక్కకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మొక్కను అందించి స్వాగతం పలికారు.
ఈ సమీక్షా సమావేశంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఎల్ నినో, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సీతక్క సమీక్షించారు. సాగునీరు, తాగునీరుకు సంబంధించిన అంశాలను సాగునీటి పారుదల శాఖ అధికారులు, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరు, అభివృద్ధి పనుల పురోగతి గురించి వివరించారు.
ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ తాగునీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు చేపట్టే బోర్ రీచార్జ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, నీటి నిల్వలు, రిజర్వాయర్లు, బోర్లు, మోటార్లు తదితర వాటి పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని పేర్కొన్నారు.
ముఖ్యంగా వేసవి వరకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకుని తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. ప్రతీ ఇంటింటికీ ఇంకుడు గుంత, ప్రతీ పంటకు పంట కుంటలను,ప్రతీ ఊరు కి ఊట కుంటలను నిర్మించాలన్నారు. గ్రామాల్లో చెక్డ్యామ్‌ల నిర్మాణం, నీటి రీచార్జ్ వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీటి ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.
గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, ప్రజలకు అవసరమైన తాగునీటి వసతులను కూడా ప్రత్యేకంగా పరిశీలించాలని అన్నారు.
ప్రజలకు సరఫరా చేసే నీరు స్వచ్ఛమైనదిగా.. సురక్షితమైనదిగా ఉండేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.
ప్రతి గ్రామంలో తాగునీటి వనరుల పరిస్థితిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, పెద్ద మోటార్ల మరమ్మతులు, పైపులైన్ల సమస్యలు తదితర సమస్యలను వెంటనే గుర్తించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ఏడాది వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ప్రజలకు నిరంతరాయంగా సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సాగునీరు, తాగునీటి సరఫరాకు సంబంధించి గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ప్రతిపాదిత పనులను వేగవంతంగా పూర్తి చేయడంపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టెందుకే ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రోడ్లు, వంతెన, చెక్ డ్యామ్, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాల పరిధిలో చేపట్టిన హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఆవాసం నుండి గ్రామానికి, గ్రామం నుండి మండల కేంద్రానికి రహదారి సదుపాయం ఉండాలనేదే హ్యామ్ రోడ్స్ లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధి కల్పించడం ద్వారా కూలీలకు ఉపయోగపడాలన్నారు.
ఉపాధి కల్పించడం ద్వారా గ్రామం సమగ్రభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాభివృద్ధికి ఇదొక వరంలాంటిదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ.. వీబీజీ రాంజీ పథకం ద్వారా కూలీలకు పని దినాలు కల్పించాలని అన్నారు. పథకం ద్వారా చేపట్టిన పనుల పురోగతి పై ప్రతి పదిహేను రోజులకోసారి అధికారులు సమీక్ష చేయాలన్నారు. పనులను పూర్తి చేయడంలో, కూలీలకు ఉపాధి కల్పించే విషయంలో స్థానిక సర్పంచులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు. ఎల్ నినో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టాలి అనే అంశాలపై అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు.
ఎల్ నినో ప్రభావం ప్రధానంగా వాతావరణం వ్యవసాయం వర్షపాతం నీటి లభ్యత వంటి కీలక రంగాలపై పడే అవకాశం ఉందన్నారు.
వర్షపు నీరును ఒడిసిపట్టడం నిల్వ చేయడం భూగర్భ జలాలను పెంచడం నీటి సంరక్షణ చర్యలను చేపట్టడం అత్యంత ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు.

# నిమజ్జన ఉత్సవ సమితి కీలక కార్యవర్గానికి సన్మానం



**హుజురాబాద్** హుజురాబాద్ పట్టణంలో గణపతి నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పనిచేసిన గణపతి నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిమజ్జన ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విష్ణుదాసు గోపాల్‌రావు, గౌరవ సలహాదారులు మంచికట్ల మురళి, కళ్లెపు సుధాకర్‌రావు, గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిమజ్జనం అనంతరం ఉత్సవ సమితిని ప్రత్యేకంగా పిలిచి సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారని తెలిపారు. కార్యక్రమంలో జరిగిన మంచి, చెడు, లోటుపాట్లను సమీక్షించుకోవడం ద్వారా భవిష్యత్ ఉత్సవాల్లో వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. హుజురాబాద్‌లో గణపతి నిమజ్జనం ఎన్నడూ లేనివిధంగా సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మండపాల నిర్వాహకులతో చర్చించడం వల్ల ప్రతి ఒక్కరూ సూచనలను పాటించారని పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసినప్పటికీ సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు 12 గంటల పాటు గణపతి విగ్రహాలు ఊరేగింపుగా తరలివచ్చాయని తెలిపారు. మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చిన్నారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని అభినందించారు.నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడంలో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బందితో పాటు ఆర్డీఓ జలకుమారి, తహసీల్దార్ నరేందర్, ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ సమష్టిగా పనిచేయడంతో నిమజ్జన కార్యక్రమం విజయవంతమైందన్నారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లు నిమజ్జన ఉత్సవ సమితి కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిమజ్జన ఏర్పాట్లలో విశేషంగా పనిచేసిన మున్సిపల్ సిబ్బందిని కూడా సత్కరించారు. చైర్‌పర్సన్ సుహాసిని మాట్లాడుతూ.. నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీ 200 శాతం అంకితభావంతో పనిచేసిందని, వారి సహకారం మున్సిపల్ పాలకవర్గానికి ఎంతో దోహదపడిందని అన్నారు. సమితి అందించిన సేవలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను కూడా ఇదే స్ఫూర్తితో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ సమితి సహకారం అవసరమని పేర్కొన్నారు.అనంతరం నిమజ్జన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కన్నన్ దురైరాజు, నల్లగోని రాకేశ్, కోరపల్లి సురేష్, సలహాదారులు అంకతి వాసు, కనకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు అయిత సందీప్, పంజాల సతీష్, కోశాధికారి కొమురవెల్లి సంతోష్, కార్యవర్గ సభ్యులు భూసారపు శ్రీనివాస్, ఆకుల సదానందం, నూనె సదానందం, కందుల సందీప్, నాగకోయల్ కార్ సుమన్, మేకల మల్లేష్, మేకల తిరుపతి, కొమురవెల్లి రాజు, దామెర అనురాగ్, సందమల్ల బాబు, పాషా సౌండ్స్ ఉల్ఫత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుదారులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి.....

**తోలేటి శ్రీకాంత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేతువృత్తలు విభాగం రాష్ట్ర అధ్యక్షులు**

**తాడేపల్లిగూడెం:** తాడేపల్లిగూడెం డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోరాడి సాధించుకోవాలని అన్నారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా విశ్వబ్రాహ్మణుల కుల వృత్తులైన స్వర్ణకార, వడ్రంగి, కంచర, కమ్మర, శిల్పి వృత్తిదారులందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు చేతి వృత్తిదారులు పనులు లేక నిత్యావసర వస్తువులు విపరీతంగా పెరిగిపోయి అల్లాడుతున్నా రని అన్నారు వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సం ఘం అధ్యక్షులు గురజాడ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం సమావేశం జరిగిందని రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో విశ్వబ్రాహ్మణుల చైతన్యపరిచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేస్తానని అన్నారు

# ఇంటర్వ్యూకు వచ్చిన జర్నలిస్టులతో డిటీఓ వ్యవహారంపై వివాదం

- ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండానే వెళ్లిపోయిన జిల్లా రవాణా అధికారి
- ఓవర్‌లోడ్ వాహనాలపై వివరణ కోరగా మౌనం..
- ఛాంబర్‌లో జర్నలిస్టుల వీడియో చిత్రీకరణపై మరో వివాదం
- ఎంత జరిమానా వసూలు చేశారు?
- ఇతర రాష్ట్రాల వాహనాల పర్మిట్లను ఎలా తనిఖీ చేస్తున్నారు?
- 25 మెట్రిక్ టన్నుల స్టోన్ మెటల్ తరలించే టిప్పర్ల బరువును ఎలా నిర్ధారిస్తున్నారు?
- జర్నలిస్టులు ప్రశ్నలు అడిగిన సమయంలో డిటీఓ ఎందుకు బయటకు వెళ్లారు?
- డిటీఓ ఛాంబర్‌లో సాబీర్ ఏ హోదాలో ఉన్నారు?
- జర్నలిస్టులను వీడియో తీయడానికి ఆయనను ఎవరు పంపించారు?
- ఆయనను డిటీఓ పంపించారన్న ఆరోపణపై అధికారిక సమాధానం ఏమిటి?
- సంబంధిత సమయానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తారా?
- ప్రజా ప్రయోజన ప్రశ్నలకు రవాణాశాఖ అధికారికంగా సమాధానం ఇస్తుందా?
- ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా?


**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 ఈ వార్త :**

జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఓవర్‌లోడ్ వాహనాల రవాణా, ఇతర రాష్ట్రాల వాహనాల పర్మిట్లు, మైనింగ్ సరుకు రవాణా, క్రషర్ యజమానుల వాహనాల తనిఖీలపై వివరణ కోరేందుకు వెళ్లిన జర్నలిస్టులకు చేదు అనుభవం ఎదురైనట్లు వారు తెలిపారు. జిల్లా రవాణా అధికారి జె. సురేష్ కుమార్‌ను ఇంటర్వ్యూ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులు పలు అంశాలపై ప్రశ్నలు సంధించేందుకు ప్రయత్నించగా, ఆయన సమాధానం ఇవ్వకుండా కార్యాలయం నుంచి బయటకు వెళ్లిపోయారని జర్నలిస్టులు ఆరోపించారు.

జిల్లాలో భారీ వాహనాల ద్వారా స్టోన్ మెటల్, ఇతర సరుకుల రవాణాపై పర్యవేక్షణ ఎలా జరుగుతోంది? ఓవర్‌లోడ్ వాహనాలపై ఎన్ని కేసులు నమోదయ్యాయి? ఎంతమేర జరిమానాలు విధించారు? ఇతర రాష్ట్రాల వాహనాలకు అవసరమైన నేషనల్ పర్మిట్లు, ఇతర అనుమతులను ఎలా తనిఖీ చేస్తున్నారు? వంటి అంశాలపై అధికారిక వివరణ కోరేందుకు జర్నలిస్టులు ఈూ కార్యాలయానికి వెళ్లినట్లు తెలిపారు.

**ఓవర్‌లోడ్ వాహనాలపై ప్రశ్నల వర్షం...**

ఒక టిప్పర్‌లో భారీగా స్టోన్ మెటల్ తరలిస్తున్న సందర్భంలో వాహనం అనుమతించిన బరువు ఎంత? వాస్తవంగా ఎంత బరువుతో వెళ్తోంది? వాహనం ఆర్సి లోని జివిడబ్ల్యూ ఎంత? పర్మిట్‌లో అనుమతించిన బరువు ఎంత? బిల్లు, వే-బ్రిడ్జి బరువు, ఇతర సంబంధిత పత్రాలు సరిపోతున్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా 25 మెట్రిక్ టన్నుల వరకు స్టోన్ మెటల్ తరలించే టిప్పర్ల విషయంలో వాహనం సామర్థ్యానికి అనుగుణంగా సరుకు ఉందా? ఓవర్‌లోడ్ ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటున్నారా? అనే విషయంపై రవాణాశాఖ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు పేర్కొన్నారు. గత మూడు లేదా ఆరు నెలల్లో ఎన్ని ఓవర్‌లోడ్ కేసులు నమోదు చేశారు? ఎన్ని వాహనాలను డిటైన్ చేశారు? ఎంత జరిమానా వసూలు చేశారు? ఇతర రాష్ట్రాల వాహనాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు? వంటి గణాంకాలను కూడా అడిగేందుకు జర్నలిస్టులు ప్రయత్నించారు.



**ప్రశ్నలకు సమాధానం లేకుండానే బయటకు?**

ఈ అంశాలపై వివరణ కోరుతున్న సమయంలో డిటీఓ సురేష్ కుమార్ సమాధానం ఇవ్వకుండా కార్యాలయం నుంచి బయటకు వెళ్లిపోయారని జర్నలిస్టులు తెలిపారు. దీంతో “ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ప్రశ్నలకు అధికారిక సమాధానం ఎందుకు ఇవ్వలేదు?” అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు.

అయితే డిటీఓ ఎందుకు బయటకు వెళ్లారు? ఆయనకు అత్యవసర పని ఉందా? లేక మీడియా ప్రశ్నలకు సమాధానం ఇవ్వకూడదనే ఉద్దేశంతో వెళ్లారా? అన్నది ఆయన వివరణతోనే స్పష్టమవ్వాల్సి ఉంది.

డిటీఓ ఛాంబర్‌లో మరో ఘటన...



ఇదే సమయంలో డిటీఓ ఛాంబర్‌లో మరో ఘటన చోటుచేసుకున్నట్లు జర్నలిస్టులు ఆరోపించారు. సాబీర్ అనే వ్యక్తి డిటీఓ ఛాంబర్‌లోకి వచ్చి తన సెల్‌ఫోన్‌లో వీడియో రికార్డింగ్ చేస్తూ అక్కడ ఉన్న జర్నలిస్టులను చిత్రీకరిస్తున్నట్లు అనుమానం కలిగిందని వారు తెలిపారు. ఆ వ్యక్తి కంప్యూటర్ ఆపరేటర్‌తో మాట్లాడుతున్నట్లు కనిపిస్తూ జర్నలిస్టుల వైపు సెల్‌ఫోన్ పెట్టడంతో అనుమానం వచ్చిందని, దీంతో అతడిని ఆపి వీడియో ఎందుకు తీస్తున్నావని ప్రశ్నించినట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు. మొదట తాను ఎలాంటి వీడియో తీయలేదని చెప్పినట్లు, ఫోన్‌లోని వీడియో గురించి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చినట్లు వారు తెలిపారు.

**ఎవరు పంపించారు?” అన్న ప్రశ్నకు భిన్నమైన సమాధానాలు...**

జర్నలిస్టుల కథనం ప్రకారం, సాబీర్‌ను మమ్మల్ని వీడియో ఎందుకు తీస్తున్నారు? ఎవరు పంపించారు?” అని ప్రశ్నించగా, మొదట డిటీఓ పంపించారని చెప్పినట్లు వారు ఆరోపించారు. అనంతరం అదే విషయాన్ని మళ్లీ ప్రశ్నించగా క్యాజువల్‌గా వీడియో వచ్చిందని” చెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో అతని సమాధానాలపై జర్నలిస్టులు అనుమానం వ్యక్తం చేశారు. అయితే సాబీర్‌ను డిటీఓ నిజంగానే వీడియో తీయడానికి పంపించారా? లేక అతను తనంతట తానే వీడియో తీశాడా? అన్న విషయం అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. దీనిపై డిటీఓ సురేష్ కుమార్ వివరణ ఇవ్వాల్సి ఉంది.

**కార్యాలయంతో సంబంధం ఏమిటి?**

సాబీర్‌కు జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఏదైనా అధికారిక బాధ్యత ఉందా? ఆయన ప్రభుత్వ ఉద్యోగినా? కాంట్రాక్ట్ సిబ్బందా? లేక ప్రైవేట్ వ్యక్తినా? అన్నదానిపై కూడా స్పష్టత అవసరమని జర్నలిస్టులు పేర్కొన్నారు. అతను ప్రైవేట్ వ్యక్తి అయితే డిటీఓ ఛాంబర్‌లోకి ఏ హోదాలో ప్రవేశించారు? జర్నలిస్టులను వీడియో తీసే పరిస్థితి ఎందుకు వచ్చింది? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అతను రవాణాశాఖ తరఫున ఏదైనా అధికారిక పని చేస్తున్న వ్యక్తి అయితే, ఆయన హోదా, విధులు ఏమిటో అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

**సీసీటీవీ ఫుటేజీతో నిజం తేల్చాలని డిమాండ్...**

ఈ ఘటనపై అసలు వాస్తవాలు బయటకు రావాలంటే సంబంధిత సమయానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పరిశీలించాలని జర్నలిస్టులు కోరుతున్నారు. డిటీఓ ఛాంబర్‌లోకి సాబీర్ ఎప్పుడు ప్రవేశించారు? ఎవరితో కలిసి వచ్చారు? ఎంతసేపు ఉన్నారు? జర్నలిస్టుల వైపు ఫోన్ ఎందుకు పెట్టారు? వీడియో రికార్డింగ్ జరిగిందా? ఎవరి సూచనతో జరిగిందన్నది సీసీటీవీ తో పాటు ఫోన్‌లోని అసలు వీడియో ఆధారంగా పరిశీలిస్తే స్పష్టత వచ్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.



**కలెక్షన్ ఏజెంట్” ఆరోపణలపైనా స్పష్టత కావాలి...**

సాబీర్‌ను కొందరు “కలెక్షన్ ఏజెంట్”గా పేర్కొంటున్నప్పటికీ, ఈ ఆరోపణను అధికారికంగా నిర్ధారించే ఆధారాలు బయటకు రావాల్సి ఉంది. ఆయన నిజంగా రవాణాశాఖ కార్యాలయంలో ఏదైనా అధికారిక పని చేస్తున్నారా? అయితే ఎవరి అనుమతితో? ఏ విధమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు? అన్నదానిపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**జర్నలిస్టులను అవమానించారన్న ఆరోపణ...**

ఇంటర్వ్యూ కోసం వచ్చిన జర్నలిస్టులకు సమాధానం ఇవ్వకుండా అధికారి వెళ్లిపోవడం, అనంతరం ఛాంబర్‌లో జర్నలిస్టుల వీడియో చిత్రీకరణకు సంబంధించిన ఘటన చోటుచేసుకోవడంతో తమను అవమానించినట్లుగా భావిస్తున్నామని జర్నలిస్టులు పేర్కొన్నారు.



అయితే ఈ ఆరోపణలపై డిటీఓ సురేష్ కుమార్ వివరణ తీసుకోవడం కీలకం. జర్నలిస్టులను అవమానించలేదు, మీడియా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను,సాబీర్‌ను వీడియో తీయడానికి నేను పంపలేదు” వంటి వివరణ ఏదైనా ఉంటే దానిని కూడా ప్రచురించాల్సిన అవసరం ఉంది.

**రవాణాశాఖ పనితీరుపై ప్రశ్నలు...**

జిల్లాలో ఓవర్‌లోడ్ వాహనాలపై అధికారులు తీసుకున్న చర్యల వివరాలు కూడా ఇప్పుడు కీలకంగా మారాయి. గత ఆరు నెలల్లో ఎన్ని వాహనాలను తనిఖీ చేశారు? ఎన్ని ఓవర్‌లోడ్ కేసులు నమోదు చేశారు? ఎంత జరిమానా వసూలు చేశారు? ఎన్ని వాహనాలను డిటైన్ చేశారు? ఇతర రాష్ట్రాల వాహనాలపై ఎన్ని చర్యలు తీసుకున్నారు? మైనింగ్ సరుకు రవాణాలో నిబంధనల ఉల్లంఘనలపై ఎన్ని కేసులు నమోదయ్యాయి? అనే వివరాలను రవాణాశాఖ వెల్లడిస్తే పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**ఉన్నతాధికారులు స్పందించాల్సిన సమయం...**

జర్నలిస్టులు లేవనెత్తిన ప్రశ్నలు వ్యక్తిగత వివాదానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రభుత్వ రవాణాశాఖ పనితీరు, వాహనాల తనిఖీలు, ఓవర్‌లోడ్ నియంత్రణ, ఇతర రాష్ట్రాల వాహనాల పర్మిట్ల పరిశీలన వంటి ప్రజా ప్రయోజన అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయి. అందువల్ల ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని జర్నలిస్టులు కోరుతున్నారు. సంబంధిత సీసీటీవీ ఫుటేజీ, తనిఖీ రికార్డులు, ఓవర్‌లోడ్ కేసుల గణాంకాలు, సాబీర్‌కు కార్యాలయంలో ఉన్న అధికారిక హోదా తదితర అంశాలను పరిశీలిస్తే వివాదానికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది...

## మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలలో జిల్లా కలెక్టర్ పర్యటన

**సిద్దిపేట** : కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు శుక్రవారం ములుగు మండలం కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మరియు గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి పరిధిలోగల మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ లకు అర్ అండ్ ఆర్ కాలనీల సమస్యలు చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని, నిర్వాసితులకు సంబంధించిన పరిహారం, పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల స్థలాలు, ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధించిన బడ్జెట్ మంజూరు కాగానే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాలు అర్హత మేరకు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో చెరువు పక్కన నిర్మాణం చేపడుతున్నారని చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బౌండరీ లు ఫిక్స్ చెయ్యాలని, దీనికి ఆనుకొని ప్లాట్స్



చెయ్యకూడదని ములుగు తహసిల్దార్ ను ఆదేశించారు. అర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితుల పునరావాసం కోసం భూ సేకరణ చేసి ఎవ్వరికి కేటాయించకుండా, ఎలాంటి నిర్మాణం చేపట్టని భూములను వెంటనే అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇట్టి స్థలాలు ఆక్రమణకు, మరియు ఎలాంటి పంటలు వెయ్యకుండా ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఆయా మండల తహశీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా అర్ అండ్ ఆర్ కాలనీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవియేషన్ రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు

**పెద్దపల్లి :** విమానయాన రంగంలో రాణించి మంచి కెరీర్ని సాకారం చేసుకోవాలనుకునే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు సూచించారు. హైదరాబాద్ లోని ముషారాం బాగ్ లో ఉన్న గో ఫ్లై క్యాంపస్ ఏవియేషన్ ట్రైనింగ్ సంస్థ వారు గోదావరిఖని విచ్చేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం నుండి ఈ సంస్థలో ట్రైనింగ్ పొందిన బి. అక్షయ మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గౌరవనీయులు గరిమా అగర్వాల్ మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక శ్రద్ధతో ఏవియేషన్ రంగంలో కెరీర్ ని స్థిరపరుచుకోవాలనుకున్న వారికి వారధి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి మరియు ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అవివాహిత యువతకు (18 సంవత్సరాల నుండి 27 సంవత్సరాల వరకు) ఎయిర్ హోస్టెస్, ఎయిర్పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్టు ఇందుకోసం ప్రతి బ్యాచ్ కి 45 మందికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారని చెప్పారు (కోర్స్ ఫీజ్ ఒక లక్షా తొమ్మిది వేలు – 109000/ కలెక్టర్ చెల్లిస్తారు). కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందడుగు వేయాలని ఈ సంతలో ట్రైనింగ్ పొందిన రష్మిత, సుప్రియ, అయాన్ చెప్పారు. మొత్తం ఆరు నెలల నుండి 8 నెలల పాటు అవసరమైన వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రయాణికుల సేవలు, వ్యక్తిత్వ వికాసం, గ్రూమింగ్, ఎయిర్పోర్ట్ నిర్వహణ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ విజయవంతంగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో ప్యాసింజర్ సర్వీస్ అసిస్టెంట్, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సర్వీస్, బిగ్ బడ్డీ తదితర విభాగాలలో నెలకు 18 వేల నుండి 25 వేల వరకు జీతం పొందే ఉద్యోగ అవకాశాలు పొందొచ్చని తెలియజేశారు. ఈ సువర్ణ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా కు చెందిన అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు తెలియజేశారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రైవ్ లో మొత్తం 65 మంది పాల్గొనగా డి. అక్షయ, చౌదరి శిరీష, అజ్మీరా కృష్ణవేణి, సాయి శ్రీజ, ఇషా ఫాతిమా, అఖిల మరియు కావ్యశ్రీ మొత్తం ఏడుగురు సెలెక్ట్ అయ్యారని ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. జీ సుబ్బారావు, ఝఐఅ మెంటార్ పి. ఉషా రాణి తెలియజేశారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# ఓటు బ్యాంక్ రాజకీయాలపై కాదు సామాజిక సంస్కరణలపై దృష్టి పెట్టండి

ఓటు బ్యాంకు రాజకీయాలకు బదులుగా సామాజిక సంస్కరణలు, సానుకూల మార్పులపై దృష్టి సారించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కార్యకర్తలకు శుక్రవారం పిలుపునిచ్చారు. వారణాసి నుంచి వాద్‌నగర్ వరకు సాగుతున్న సేవా యాత్ర (మోటార్ సైకిల్ ర్యాలీ)లో పాల్గొంటున్నవారితో వర్చువల్‌గా మాట్లాడారు. గత 12 ఏళ్లలో దేశంలోని నగరాలు, గ్రామాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఎంతో మెరుగుపడ్డాయని మోదీ పేర్కొన్నారు. దేశంలో మహిళల్లో స్వయం సమృద్ధి కూడా పెరిగిందని ఆయన అన్నారు. "మహాత్మా గాంధీ జీవితాన్ని పరిశీలిస్తే, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం, స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించడంతో పాటు, ఆయన ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా నిలిచారని మనకు అర్థమవుతుంది. సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు. కాబట్టి రాజకీయ కార్యకర్తలుగా మనం కూడా ఓటు బ్యాంకుల గురించి ఆలోచించకుండా, సామాజిక సంస్కరణ, సానుకూల మార్పు దిశగా కృషిని కొనసాగించాలి. సమాజానికి సేవ చేసేవారు గౌరవం పొందడానికి అర్హులు" అని మోదీ అన్నారు.






**'అందుకే పాదాలు కడిగి ఆశీస్సులు'**

అదే సమయంలో ప్రయాగ్‌రాజ్‌లో పారిశుధ్య పనులు చేపట్టిన వారిని ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు. వారి కృషి వల్ల కుంభమేళా పరిశుభ్రత విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, తద్వారా దేశ గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అందుకే భారత్ గౌరవాన్ని ఇంతగా పెంచిన వారి పాదాలను కడిగి, వారి ఆశీస్సులు పొందాలని తాను భావించినట్లు చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలో 'సేవా యాత్ర' చాలా ముఖ్యమైన పాత్ర పోషించిందని, దేశంలో తాను సందర్శించని జిల్లాలు దాదాపు లేవని మోదీ చెప్పారు. చాలా జిల్లాల్లో రాత్రిపూట బస చేసే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రతి ప్రయాణం, అందులో పొందిన ప్రతి అనుభవం నేటికీ తనకు గురువులా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని మోదీ తెలిపారు. ఆ ప్రయాణాలు తనకు ఎంతో నేర్పించాయని అన్నారు.

మోదీ 76వ పుట్టినరోజున అంటే సెప్టెంబర్ 17న వాద్‌నగర్, వారణాసిలో మొత్తం రెండు బైక్ ర్యాలీలు ప్రారంభమయ్యాయి. అవి అక్టోబర్ 7న ముగుస్తాయి. ప్రధాన మంత్రి మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని వాద్‌నగర్ నుంచి వారణాసికి, వారణాసి నుంచి వాద్‌నగర్‌కు ఆ బైక్ ర్యాలీలు జరుగుతాయి. గుజరాత్‌లోని వాద్‌నగర్ మోదీ జన్మస్థలం కాగా, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి 2014 నుంచి ఆయన ఎంపీగా ఎన్నికవుతున్నారు. సేవా భావాన్ని నేరుగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఆ రెండు ర్యాలీలు వివిధ పట్టణాలు, జిల్లాలు, గ్రామాల గుండా సాగుతున్నాయి. తన జీవితాన్ని తీర్చిదిద్దిన విలువలను వాద్‌నగర్ తనకు అందించిందని, ఆ విలువలకు కాశీ (వారణాసి) సేవా భావనతో కూడిన అనేక కోణాలను జోడించిందని మోదీ పేర్కొన్నారు.

"యువ మిత్రులైన మీరందరూ కూడా సేవా భావనతో కూడిన అనేక కోణాలతో ఆ ప్రయాణాన్ని మరింత అర్థవంతం చేస్తుండటం నాకు సంతోషాన్నిస్తోంది. ఆ రెండు బైక్ ర్యాలీలు ప్రజా భాగస్వామ్యానికి సంబంధించిన అనేక అంశాలను అంటే 'సేవ', 'సంపర్క్' (అనుసంధానం), యువత భాగస్వామ్యం, సామాజిక సంక్షేమం, సాంస్కృతిక అనుసంధానం, సామాజిక చైతన్యం వంటి వాటిని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తీసుకువెళుతున్నాయి" అని మోదీ తెలిపారు.

సంఘ్ పరివార్ సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళులు అర్పిస్తూ, సమాజం పట్ల బాధ్యతలను నెరవేర్చడానికి ఉపాధ్యాయ ఏడు సూత్రాలను వివరించారని, ఆ సూత్రాలు ప్రతి బీజేపీ కార్యకర్తలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని ప్రధాన మంత్రి అన్నారు. సేవా భావం, సమతుల్యత, ఆత్మనిగ్రహం, సమన్వయం, సానుకూల దృక్పథం, సున్నితత్వం, సంభాషణ అనేవి ఆ ఏడు సూత్రాలని ఆయన పేర్కొన్నారు. "అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించిన తర్వాతే మేము ఆగుతాం. ఈ భావన సేవా సంకల్ప యాత్రలో ప్రతిబింబిస్తోంది ఇది అన్ని చోట్లా కనిపిస్తోంది" అని ఆయన అన్నారు.

# పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు

బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మోకరిల్లాల్సి వచ్చిందన్నారు. శుక్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్‌ను కేంద్ర హోం మంత్రి గ్రేటర్ నొయిడాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీ భారీగా పెరిగిందని అమిత్? షా చెప్పారు. 80దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్ ఉగ్రవాదుల భరతం పడుతున్నాయని అన్నారు.

"దేశవ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల అభివృద్ధి జరిగింది. మన రక్షణ ఉత్పత్తి రూ.1,78,000 కోట్లను దాటింది. 2013-14తో పోలిస్తే రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 56రెట్లు వృద్ధి సాధించాం. 80 దేశాలకు దేశ రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. యూపీలో తయారైన బ్రహ్మోస్ పాకిస్థాన్ నిద్రను దూరం చేస్తోంది. ఇది మార్పుకు అతిపెద్ద సంకేతం. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్ మావోయిస్టులు, ఉగ్రవాదులకు నిద్రను దూరం చేసింది.'

**మోదీ విధానాల వల్లే ఈ మార్పు!**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉన్న రాజకీయ స్థిరత్వాన్ని అమిత్? షా కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న మోదీ, విధానాలను రూపొందించడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూశారని చెప్పారు. అందువల్లే భారత్? గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్? తన వృద్ధి రేటును నిలబెట్టుకోవడమే కాకుండా దానిని మరింత వేగవంతం చేసిందని షా అన్నారు. 2047ఆగస్టు 15 నాటికి భారత్ అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందన్న మోదీ



సంకల్పం నిజమౌతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**'యోగి ప్రభుత్వ హయాంలో మాఫియాను తుదిముట్టించాం'**

ఉత్తర్?ప్రదేశ్?లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మాఫియాపై ఉక్కుపాదం మోపిందని అమిత్? షా ఉద్ఘాటించారు. మాఫియా శక్తులను తుడిచిపెట్టడానికి ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్? ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని నొక్కి చెప్పారు. ఆపై, రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. 2017లో బీజేపీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ఆయన గుర్తు చేసుకున్నారు.

"2013లో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక సదస్సును నిర్వహించింది. అయితే, లఖ్?నవూలోని శాంతిభద్రతల పరిస్థితి కారణంగా ఆ కార్యక్రమాన్ని దిల్లీలో నిర్వహించాల్సి వచ్చింది. ఎందుకంటే, లఖ్?నవూలో నెలకొన్న భయాందోళన పరిస్థితుల కారణంగా ఏ పెట్టుబడి దారుడు అక్కడికి రావడానికి సిద్ధంగా లేరని అప్పటి యూపీ అధికారులే స్వయంగా మీడియాతో చెప్పారు. అయితే, అప్పటి పరిస్థితులను ప్రస్తుత పరిస్థితులతో పోల్చి చూస్తే ఎంతో మార్పు ఉంది. ప్రస్తుతం రాష్ట్రం భయ రహితంగా, పెట్టుబడులకు కేంద్రంగా, జాతీయ వృద్ధికి చోదక శక్తిగా మారిందని, ఆ ఘనత డబుల్ ఇంజిన్ సర్కార్‌దే. ఈ సానుకూల మార్పు వల్లే యూపీ ఇప్పుడు 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకోగలిగింది."

ఒకప్పుడు ఉత్తర్‌ప్రదేశ్‌ను పాలించిన సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీల పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అమిత్ షా ఎత్తి చూపారు. "ఒకప్పుడు ఇక్కడ ఎస్పీ, బీఎస్పీ పాలనలో ఒక 'క్రైమ్ ఇండస్ట్రీ' వర్ధిల్లేది. కానీ, 10 సంవత్సరాల తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వారి హయాంలో నెలకొన్న గూండాయిజాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టింది. అక్రమ పిస్టల్ తయారైన స్థానంలో, డిఫెన్స్ కారిడార్‌ను ఏర్పాటు చేశారు. వాహనాల చోరీ జరిగిన ప్రాంతంలో వాహన తయారీ వచ్చింది. అలాగే, చైన్‌స్నాచింగ్ జరిగిన చోట మెడికల్ డివైజ్ పార్కు వస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**ఆ స్కీమ్ వల్ల సొంత రాష్ట్రంలోనే యువతకి ఉద్యోగ అవకాశాలు**

రాష్ట్రంలో ఉపాధి, స్థానిక తయారీ రంగంపై 'వన్? డిస్ట్రిక్ట్? వన్ ప్రొడక్ట్' పథకం ప్రభావాన్ని కూడా అమిత్? షా ప్రముఖంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు ఇక్కడి ప్రజలు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లేవారు. అయితే వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమం వల్ల యూపీ యువత తమ సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు పొందుతున్నారు. అంతేకాదు, రాష్ట్ర ఉత్పత్తులను, తయారీదారులను మరింతగా ప్రోత్సహించేందుకు ఓడీఓపీ వెబ్‌సైట్‌ను ప్రారంభించాం. దీని ద్వారా వ్యాపార, ఉత్పత్తి కార్యకలాపాలను సులభతరం చేయడంతో పాటు, ప్రపంచానికి రాష్ట్ర గుర్తింపును చాటుకోవడానికి సహాయపడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

# 'సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి'

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా శుక్రవారం నిరసనలు చేపట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా, ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, సీఈసీ పదవి నుంచి ఆయనను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. జమ్మూకశ్మీర్, అసోం, ఉత్తరాఖండ్, బంగాల్, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, మణిపుర్ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సంఘం కార్యాలయాల వైపు ర్యాలీ చేస్తూ సీఈసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "ఓటు చోరీ చేస్తూ ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వాలను అధికారంలోకి తెస్తోంది. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని గత మూడేళ్లుగా చెబుతూ వస్తున్నారు. ఈ రోజు అది వాస్తవమని రుజువైంది. రాహుల్ దృఢ సంకల్పానికి నేను సెల్యూట్ చేస్తున్నాను. ఇది దేశానికి ఎంతో మేలు చేస్తుంది. మాకు నిష్పక్షపాతమైన, స్వచ్ఛమైన ఎన్నికలు కావాలి" అని ఉత్తరాఖండ్ పీసీసీ అధ్యక్షుడు గణేశ్ గోడియాల్ అన్నారు. యూపీలోని లఖ్‌నవూలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎస్?ఐఆర్?కు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించారు. హజ్రత్‌గంజ్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడించేందుకు వారు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. మణిపుర్‌లో కాంగ్రెస్ నేతలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేసి, విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ లాంఫెల్‌పట్‌లోని ప్రధాన ఎన్నికల కార్యాలయంవైపు ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.




తర్వాత ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది. దీనితో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కాంగ్రెస్ నిరసనల నేపథ్యంలో పోలీసులు జమ్మూకశ్మీర్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే శ్రీనగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసన సభ లోపల నిరసన ప్రదర్శనలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. అలాగే గువాహటి, చండీగఢ్, దేహ్రాదూన్, లఖ్‌నవూ, కోల్‌కతాల్లో కూడా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. మరోవైపు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) తమ రాష్ట్ర విభాగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సంఘాల కార్యాలయాల వరకు పాదయాత్రలు నిర్వహించాలని స్పష్టం చేసింది.

**బ్రదర్- అప్రూవర్‌గా మారండి**

మరోవైపు బీఎల్ఓ అప్లికేషన్‌లో ప్రత్యేకంగా 'మార్క్ వీఐపీ' ఫీచర్‌ను సృష్టించి, ఓటర్ సమానత్వంపై ఎన్నికల సంఘం దాడి చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. అసలు ఎన్నికల సంఘం భారతీయ ఓటర్లను ఎందుకు, ఏ ప్రాతిపదికన వేరు చేస్తోందని ప్రశ్నించింది. అందుకే సీఈసీ జ్ఞానేశ్ కుమార్? అప్రూవర్?గా మారాలని, విచారణను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్?లను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. కాగా, సీఈసీ తీసుకున్న ఎస్?ఐఆర్?తో సహా పలు కీలక నిర్ణయాలు చెల్లవని కాంగ్రెస్? అధికార ప్రతినిధి పవన్? ఖేడా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జరుగుతున్న అన్ని పరిణామాలను గమనిస్తోందని, సరైన సమయంలో సరైన చర్యలు తీసుకుంటుందనే నమ్మకం తమకు ఉందని ఆయన అన్నారు.

## ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు

ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేయకపోవడం వల్ల అంతర్జాతీయ సమాజంలో అసహనం పెరుగుతోందని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. సంస్కరణలను వ్యతిరేకించేవారు ఐరాసను కేవలం వాడుకుంటున్నారని, దాని పట్ల వారికి ఏమాత్రం శ్రద్ధలేదని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్?లో ఏటా జరిగే ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వస్తుందని, అయితే ప్రస్తుతం ఆ డిమాండ్ మరింత బలపడుతోందని ఆయన స్పష్టం చేశారు. ఐరాస సాధారణ సభ 81వ సమావేశాల సందర్భంగా అబర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్, రిలయన్స్ ఫౌండేషన్, భారత్‌లోని యూఎన్ కార్యాలయం, ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి బృందం- సంయుక్తంగా ఓ మంత్రుల స్థాయి సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో పాల్గొన్న జైశంకర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఐరాస సంస్కరణల విషయంలో మనం నిజాయితీగా ఉంటే, కచ్చితంగా ఒక నిర్దిష్ట ముసాయిదా (టెక్స్ట్) ఆధారంగా చర్చలు జరపాలి. అలా చేయకపోతే అది చర్చ అనిపించుకోదు. కేవలం కాలపాయన మాత్రమే అవుతుంది. వాస్తవానికి నేటి యూఎన్ చాలా భిన్నంగా ఉండాలి. వాస్తవ ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మరింత మారాలి. అంతర్జాతీయ సమాజం ఈ సంస్కరణలనే కోరుతోంది. ఇది ఐక్యరాజ్యసమితికి వ్యతిరేకించడం కాదు. నిజానికి దాని పట్ల శ్రద్ధ ఉన్న వారే దానిని సంస్కరించాలని కోరుకుంటారు. సంస్కరణలను వ్యతిరేకించేవారికి ఐరాస పట్ల నిజమైన శ్రద్ధలేదు. వారు దానిని కేవలం వాడుకుంటున్నారు" అని జైశంకర్ పేర్కొన్నారు.

**అలా అయితే సంస్కరణలు చేయలేం!**

ప్రస్తుత పరిస్థితుల్లో అందరి ఏకాభిప్రాయంతో ఐరాసలో సంస్కరణలు చేయడం సాధ్యం కాదని జైశంకర్ తేల్చిచెప్పారు. "ప్రజాస్వామ్యంలో మనం ఓటింగ్ జరిపి, మెజారిటీ ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాం. ఎందుకంటే భిన్నమైన అభిప్రాయాలు ఉన్నవారు ఉంటారు. ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలు వెల్లడించే హక్కు ఉండాలి. ఆ తర్వాత ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకోవాలి. అలాగే ఐరాసలో సంస్కరణల కోసం ఒక ముసాయిదా తప్పనిసరిగా ఉండాలి. దానిపై అందరి అభిప్రాయాలు సేకరించాలి. తద్వారా ప్రజాస్వామ్యబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**పరస్పర సహకారం పెరుగుతోంది!**

ప్రస్తుతం గ్లోబల్ సౌత్ దేశాల మధ్య పరస్పర సహకారం, పంచుకునే ధోరణి గణనీయంగా పెరిగిందని జైశంకర్ పేర్కొన్నారు. "ప్రస్తుతం చాలా దేశాలు ఒకదానితో ఒకటి మాట్లాడడానికి, కలిసి మరిన్ని పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది చాలా మంచి పరిణామం. ఎందుకంటే ఇది పాతకాలపు పరస్పర ఆధారిత సంబంధాలను తొలగిస్తుంది. ప్రపంచం మరింత ప్రజాస్వామ్యయుతంగా మారుతుంది" అని జైశంకర్ అన్నారు.

**ఐరాస సెక్రటరీ జనరల్‌గా ఓ మహిళ**

తదుపరి ఐరాస సెక్రటరీ జనరల్ ఎంపిక విషయం గురించి కూడా జైశంకర్ మాట్లాడారు. ఓ మహిళను యూఎన్ సెక్రటరీ జనరల్‌గా నియమించాలనే ఆలోచన కింది స్థాయి నుంచి వచ్చిందని, ఇది పై స్థాయి నుంచి రుద్ధబడలేదని ఆయన స్పష్టం చేశారు.

**గుటెరస్ ఏమన్నారు**

యూఎన్ సెక్రటరీ జరల్ ఆంటోనియో గుటెరస్?, ఐరాస సాధారణ సభలో జరిగిన ఉన్నత స్థాయి చర్చల సందర్భంగా ప్రపంచ నాయకులు ఓ పిలుపునిచ్చారు. ప్రస్తుత వాస్తవ ప్రపంచానికి అనుగుణంగా, సమకాలీన భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి తగిన విధంగా, పూర్తి చట్టబద్ధత కలిగి ఉండేలా భద్రతా మండలిని సంస్కరించాలని ఆయన కోరారు. 1945లో ఏర్పాటైన 15 దేశాల భద్రతా మండలి, ప్రస్తుత 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా లేదు. అందుకే భద్రతా మండలిలో శాశ్వత, అశాశ్వత సభ్య దేశాల సంఖ్యను విస్తరించడంతో సహా సమూల సంస్కరణలు తీసుకురావాలని భారత్ చాలా కాలంగా కోరుతోంది. ఐరాస భద్రతా మండలిలో తనకు శాశ్వత సభ్యత్వం లభించాలని, ఇందుకు భారత్?కు తగిన అర్హత ఉందని స్పష్టం చేస్తోంది. కాగా ప్రస్తుతం భారత్? 2028-29 కాలానికిగాను ఐరాస భద్రతా మండలిలో నాన్?-పర్మినెంట్ సీట్ కోసం పోటీపడుతోంది. దీనికి సంబంధించిన ఎన్నికలు వచ్చే ఏడాది జూన్?లో జరగనున్నాయి.

## బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ చేపట్టి దేశంలో 13 కోట్ల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆమె ఆరోపించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ




ఇందుకు సంబంధించిన ఆధారాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచారని అన్నారు. ఈ విషయంపై అధికార బీజేపీ ఇచ్చిన వివరణలను ఆమె తోసిపుచ్చారు. ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేమని అన్నారు. "క్షమించండి. ఇది చాలా పాతబడిన, బలహీనమైన వాదన. ఎస్ఐర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న దానికి ఆధారాలు ఉన్నాయి. నా సోదరుడు చాలా విలేకరుల సమావేశాల్లో వాటిని చూపించారు. ప్రజల ముందు ఆ ఆధారాలను ఉంచారు. ఇప్పుడు ఆ విషయం స్పష్టమైంది. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలిగించారు. దీనిపై బీజేపీ కుంటిసాకులు చెప్పడం మానేయాలి" అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

**అది తీవ్రమైన నేరం!**

"ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన జోక్యం చేసుకున్నా, అది ప్రజాస్వామ్యపరంగా, రాజ్యాంగపరంగా తీవ్రమైన నేరం అవుతుంది. వారు (బీజేపీ) మన ఎన్నికల్లో జోక్యం చేసుకుంటుంటే, వారి నాయకత్వం ఎన్నికల సంఘం చేత ఇలా చేయిస్తుంటే, అది దేశద్రోహ చర్య అవుతుంది. వారు ఈ విషయాన్ని గ్రహించాలి. అలాగే వారు ఆ బాధ్యతను తీసుకోవాలి. ఒకవేళ వారు ఎలా చేయకపోతే ఎందుకు బహిరంగంగా చెప్పలేకపోతున్నారు. దేనికి వాళ్లు భయపడుతున్నారు" అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతేకాదు ఎన్నికల ఫలితాలను తారుమారు చేసే పద్ధతి చాలా కాలంగా కొనసాగుతోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. "వారు ఎన్నికలను రిగ్గింగ్ చేయడం మొదలు పెట్టిన ఎన్ని ఏళ్లు అయ్యింది?" అని నిలదీశారు. ఎస్ఐఆర్, ఎన్నికల సంఘం పనితీరుపై రాజకీయ ఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఆమె ఈ ఘాటు విమర్శలు చేయడం గమనార్హం.

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలకు డిమాండ్**

కాగా, ఎస్ఐఆర్ వివాదం నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా ప్రక్రియలో చట్టవిరుద్ధమైన చర్యలు జరిగినట్లు రుజువైతే, అందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మరోవైపు సీఈసీపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్లు విపక్ష పార్టీలు కూడా సంకేతాలు ఇస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రియాంక గాంధీని అడగగా, దీనిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లో చర్చించి, ఏం చేయాలో నిర్ణయిస్తామని ఆమె పేర్కొన్నారు.

**వారు దేశద్రోహులు**

మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్?లపై తీవ్ర విమర్శలు చేశారు. "సీఈసీ జ్ఞానేశ్? కుమార్ దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనను ఎంపిక చేశారు. జ్ఞానేశ్? కుమార్ రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ, అతనిని మోదీ, షా కాపాడుతున్నారు. 2024 ఎన్నికలకు ముందు సీఈసీపై చట్ట ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ చట్టం తెచ్చారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలన్నీ రిగ్గింగ్ అయ్యాయి. ఈ క్రమంలో ఓటు చోరీ చివరకు, చట్టం చోరీగా మారుతోంది" అని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు.

**అంతా చట్టపరంగానే జరుగుతోంది!**

తమపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పందించింది. ఎస్?ఐఆర్ ప్రక్రియ చట్టపరంగానే, నిబంధనల ప్రకారమే జరుగుతోందని ఈసీఐ స్పష్టం చేసింది. ఎన్నికల కమిషనర్ల మధ్య జరిగిన అంతర్గత చర్చలను సంస్థాగతమైన విబేధాలుగా పరిగణించలేని పేర్కొంది. అంతేకాదు ఎస్?ఐఆర్?పై తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని తేల్చిచెప్పింది.

# ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం

-మొదటిపేజీ తరువాయి

దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నియమించారు. హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్ఠానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు.మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత.రాష్ట్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు సాధించగలమని సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి కాకుండా, ముందుగానే ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించడం, వర్క్‌షాప్‌ల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేయడం చూస్తుంటే.. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఇటు 5 కార్పొరేషన్లలో బలమైన శక్తిగా ఎదిగేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోందని స్పష్టమవుతోంది.

# వెంటనే మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి

గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారు. ఇందులో భాగంగా 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారు.



?ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉంది. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మీరు చెబుతున్న మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుంది. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయి. ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుంది.

?ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుంది. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుంది.

?మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారు.

?మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. అయితే రంగనాయక సాగర్‌లో నీళ్లు లేకపోవడం వల్ల పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితితో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి కోసం రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తుంటే, మీరు మాత్రం నదుల్లో వస్తున్న నీళ్లను లిఫ్ట్ చేయకుండా కిందకు వదిలిపెడుతున్నారు.

?ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహం భారీగా కొనసాగుతున్నది. ఈ పరిస్థితిని అనుకూలంగా మార్చుకొని అన్ని మోటార్లను నడిపి నీళ్ళు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా మీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మీరు చేస్తున్న నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారుతున్నది. జలకళతో కనిపించాల్సిన రిజర్వాయర్లు ఎండిపోయి కనిపిస్తున్నాయంటే దానికి కారణం నీటి నిర్వహణలో మీ ప్రభుత్వ వైఫల్యం.

?ఇప్పటికైనా కళ్లు తెరవండి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదు మంత్రిగారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయాలను పక్కన పెట్టి రైతు ప్రయోజనాల కోసం ఆలోచించాలని, ప్రకృతిపై నెపం నెట్టి రైతులకు సాగు నీళ్లు ఇచ్చే బాధ్యత నుంచి తప్పించుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం

# 22 ఏపై బ్యాక్ స్టెప్...

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ం నిషేధిత భూముల వ్యవహారం ఇప్పుడు కేవలం రెవెన్యూ సమస్యగా కాకుండా.. రాజకీయంగా కూడా హాట్‌టాపిక్‌గా మారింది. సొంత భూములు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆవేదనకు తోడు.. బీఆర్ఎస్, బీజేపీ సహా ప్రతిపక్షాల ఆందోళనలు, అసెంబ్లీలో రగడ, ప్రభుత్వంపై వచ్చిన ప్రశ్నలు ఈ వ్యవహారాన్ని మరింత వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చకు దారితీస్తోంది. ఇంతకాలం కఠినంగా ఉన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఎందుకు సడలింపులు ప్రకటించింది? ప్రజా, రాజకీయ ఒత్తిడి పెరగడంతోనే వెనక్కి తగ్గిందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.22ం జాబితాలో ఉన్న భూముల విషయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పెద్ద సంఖ్యలో ఆస్తి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదురయ్యాయి.ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి 22ం సమస్యకు పరిష్కారం చూపేందుకు 12 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. అనుమతులు ఉన్న లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంటే.. ఇంతకాలం 22ం జాబితాలో ఉందనే కారణంతో నిలిచిపోయిన ప్రతి ఆస్తిని ఒకే గాటన చూడకుండా, అనుమతులు ఉన్న లేఅవుట్లను ప్రత్యేకంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసినట్టయింది.ఈ అంశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం మీద రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రయోగించింది. 22ం జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు జ్యుడీషియల్ విచారణ, వైట్‌పేపర్, నిషేధిత భూముల పూర్తి వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. 22ం బాధితులతో కేటీఆర్ సమావేశమై ప్రభుత్వం భూ నిషేధిత జాబితాను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ఇవి బీఆర్ఎస్ చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటిపై ప్రభుత్వం భిన్నమైన వివరణ ఇచ్చిందని గమనించాలి.అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 22ం అంశాన్ని ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రంగా తీసుకున్నాయి. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో నిరసన తెలిపారు.ఇది కేవలం అసెంబ్లీ గోడల మధ్యే ఆగలేదు. 22ం జాబితాలో తమ




భూములు చిక్కుకోవడంతో రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్య కూడా బలంగా ముందుకొచ్చింది. ఒకవైపు ప్రతిపక్షాల విమర్శలు.. మరోవైపు భూముల యజమానుల ఆందోళనలు.. ఇంకోవైపు అసెంబ్లీలో వరుసగా చర్చలు జరగడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిన వాతావరణం కనిపించింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ నిరసనలకు సంబంధించిన పరిణామాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆ పార్టీ మధ్య రాజకీయ ఘర్షణను మరింత తీవ్రతరం చేశాయి.ప్రభుత్వం మాత్రం దీనిని వెనక్కి తగ్గడంగా కాకుండా.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రక్రియగా వివరిస్తోంది. 22ం వ్యవహారం అనేక రకాల భూములు, పాత రికార్డులు, కోర్టు వివాదాలు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, లేఅవుట్లు వంటి అంశాలతో ముడిపడి ఉందని ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాల్లో మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రైవేట్ భూముల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అసెంబ్లీలో వివరించారు.కానీ రాజకీయంగా చూస్తే మాత్రం మరో కథ వినిపిస్తోంది. బాధితుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి.. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రతిపక్షాల ఆందోళనలు.. అసెంబ్లీలో నిరంతర ప్రశ్నలు.. 22ం అంశంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి నేపథ్యంలో ప్రభుత్వం పరిష్కార మార్గాన్ని వేగవంతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఒక సమస్యను పరిష్కరించేందుకు కొత్త విధానం ప్రకటించిందా? లేక సమస్య తీవ్రత రాజకీయంగా పెరగడంతో నష్టనివారణ చర్యలకు దిగిందా? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం 22ం జాబితాలోని మొత్తం భూములన్నీ ప్రైవేట్ భూములు కావు. అటవీ, ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్, వివాదాస్పద భూములు కూడా అందులో ఉన్నాయి. ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తున్నది ప్రైవేట్ పట్టా భూములకు సంబంధించిన సమస్య అని ప్రభుత్వం చెబుతోంది.అందుకే 22ం జాబితాలో ఉన్న ప్రతి భూమికి రిజిస్ట్రేషన్ అనుమతి వచ్చేసిందని భావించడం కంటే.. చట్టబద్ధమైన ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఅవుట్లు, వాస్తవంగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న భూములు, వివాదాస్పద భూములను వేరు చేసి పరిష్కరించే ప్రక్రియ మొదలైందని చూడటం కీలకం.బాధితులు తమ భూములపై హక్కు, రిజిస్ట్రేషన్ కోరుతున్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం పాత రికార్డులు, గత ప్రభుత్వాల నిర్ణయాలు, అధికారుల స్థాయిలో జరిగిన తప్పిదాలను ప్రస్తావిస్తూ పరిష్కార చర్యలను ప్రకటిస్తోంది.అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. 22ం సమస్యను ఇకపై పక్కన పెట్టే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. సమస్యపై రాజకీయ వేడి పెరగడంతో పాటు ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా దీనిని ప్రభుత్వ అజెండాలో ముందుకు తెచ్చింది. ఊఓఅం, ఉఊఓఅ, ఆఅఖ వంటి సంస్థల ఆమోదం ఉన్న లేఅవుట్ల పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రకటించిన చర్యలు అందులో భాగంగానే చూడవచ్చు.అందుకే ఇప్పుడు తెలంగాణలో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే "22ంపై మొదట ఇంత కఠినంగా వ్యవహరించి.. చివరికి సడలింపులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ప్రజా ఆగ్రహం, ప్రతిపక్షాల పోరాటం, బాధితుల ఒత్తిడే ప్రభుత్వాన్ని ఈ నిర్ణయం వైపు నెట్టాయా?"దీనికి సమాధానం మాత్రం రాబోయే రోజుల్లో కొత్త మార్గదర్శకాలు, వాస్తవంగా ఎన్ని రిజిస్ట్రేషన్లు క్లియర్ అవుతున్నాయి, ఎంతమంది బాధితులకు ఉపశమనం లభిస్తోంది అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

## రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలి

-మొదటిపేజీ తరువాయి

బలహీన వర్గాలు, సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, ప్రజాస్వామ్య విలువల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ మంత్రి ఏపీ అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పేట నారాయణన్ సభ్యులుగా ఉన్న జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. కేరళంలో వీచే రాజకీయ మార్పు గాలులు దిల్లీలో సునామీలా మారతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సాధారణంగా రుతుపవనాలు కేరళలో ప్రారంభమై అనంతరం కర్ణాటక, తెలంగాణ, యూపీ, బెంగాల్‌కు విస్తరిస్తాయని, రాజకీయాల్లోనూ అదే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరినప్పుడల్లా, అనంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చరిత్ర చెబుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. కేరళంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ మొహమ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశిష్ట ప్రజాసేవకు అందించే బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి అందుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. దేశంలో మతతత్వ శక్తులను అడ్డుకోవడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు ఇచ్చే నివాళి అని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. కేరళం లౌకిక విలువలకు కట్టుబడి ఉన్న గడ్డ అని రేవంత్‌రెడ్డి కితాబిచ్చారు. భారత్? జోడో యాత్ర సమయంలో కేరళంలో పర్యటించానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కేరళంలో పర్యటించి, నాయకత్వ మార్పునకు పిలుపునిచ్చినట్లు గుర్తుచేశారు. ప్రధాని మోదీ ఓటు చోరీ, నిధుల చోరీ, పార్టీ చోరీ సహా దేశ యువత భవిష్యత్‌ను కూడా చోరీ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలని రేవంత్‌రెడ్డి కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు లౌకికవాదులు అంతా కలిగి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువత భవిష్యత్తును దొంగిలిస్తోందని విమర్శించిన ఆయన, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించాలని ప్రజలను కోరారు. రాహుల్ గాంధీ తదుపరి భారత ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే రాజకీయ పోరాటం "గాంధీ పరివార్", "సంఘ్ పరివార్" మధ్యే జరుగుతోందని ఆయన అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ మతం, కులం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ దేశం సంఘ్ పరివార్ వైపు ఉంటుందా లేక గాంధీ పరివార్ వైపు ఉంటుందా అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేరళం కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్యదాన్ మొహమ్మద్ 8 సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు మంత్రిగా రాజకీయాల్లో పనిచేశారు. రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా ఆర్యదాన్ మొహమ్మద్ కేరళం ప్రజల మనసుల్లో నిలిచిపోయారని మొహమ్మద్ ఫౌండేషన్ పేర్కొంది.

## కళాశాలల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

జేఎన్‌టీయూ, ఓయూ పరిధుల్లోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల తీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాల విస్తీర్ణం, తరగతి గదుల పొడవు, వెడల్పులను లెక్కపెడుతున్నారు. బోధనా ప్రమాణాల తీరును బేరీజు వేసేందుకు జేఎన్‌టీయూలోని ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు. ఆ రెండూ విశ్వవిద్యాలయాలే కాకుండా హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్ల నిష్పత్తికి అనుగుణంగా అసిస్టెంట్ ప్రొపెసర్లు ఉన్నారా? లేదా? అన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా వర్సిటీల అనుబంధ గుర్తింపు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులతో ప్రవేశపెట్టిన కోర్సుల వివరాలను తీసుకుంటున్నారు. వీరి తనిఖీల్లో రంగారెడ్డి జిల్లాలో 12, మేడ్చల్ జిల్లాలో 9 ప్రైవేటు ఇంజినీరింగ్? కళాశాలల్లో లోపాలున్నాయని అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు.

### ఫీజు ఖాతాల్లో జమ చేస్తున్నారా? లేదా?

ఫీజు రీయింబర్స్?మెంట్?కు అర్హులైన విద్యార్థుల వివరాలను విజిలెన్స్? అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్? కళాశాలలకు హాజరవుతున్న వివరాల రికార్డులను వారు తీసుకున్నారు. 3 ఏళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకూ బీటెక్? పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్?మెంట్? డబ్బు వారి అకౌంట్లో జమచేస్తున్నారా? లేదా? అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎందుకంటే ఇంజినీరింగ్? పూర్తిచేసిన విద్యార్థులకు కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలను వారి నుంచి వసూలు చేసుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్?మెంట్? డబ్బులు విడుదల చేశాక వాటిని విద్యార్థుల అకౌంట్లో జమచేయాలి.

### కళాశాలల నిర్మాణాలపై ఆరా

అనుబంధ గుర్తింపు ఏఐసీటీఈ అనుమతులు పొందిన ఇంజినీరింగ్? కళాశాలల్లో ప్రమాణాలకు అనుగుణంగా తరగతి గదుల నిర్మాణాలను, ప్రయోగశాలల్లో ల్యాబ్? ఎక్విప్?మెంట్లను విజిలెన్స్? అధికారులు పరిశీలిస్తున్నారు. తరగతి గదుల చుట్టుకొలతలు, విస్తీర్ణం సక్రమంగా ఉందా లేదా అని తెలుసుకునేందుకు టేప్‌లతో లెక్కలు తీసుకుంటున్నారు. గ్రంథాలయంలో పుస్తకాలు, కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్లు, క్రీడా మైదానం, పరికరాల వివరాలను లిఖితపూర్వకంగా తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాల్లోని 2 ఇంజినీరింగ్ కళాశాల్లో సివిల్ ఇంజినీరింగ్? తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఒక విడత తనిఖీలు పూర్తియ్యాక ప్రభుత్వానికి నివేదికలు అందించనున్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని పలు విద్యాసంస్థల్లో విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్? యూనివర్సిటీలో సెప్టెంబర్? 19న అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్?పిష్?లకు సంబంధించిన డేటా తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

## విఘ్నేశ్వరా వెళ్లి రావయ్యా

అశేష భక్త వాహిని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్? నగరం జనసంద్రంగా మారింది. తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్? టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్?లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. 'జై బోలో గణేశ్? మహరాజ్ ?కీ జై' అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు. బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్?బండ్ క్రేన్? 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహరాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి గణేశుడు చేరుకున్నాడు. నిమజ్జనాల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

### భారీ భద్రతా వలయంలో హైదరాబాద్

గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నగరాన్ని భారీ భద్రతా వలయంలోకి తీసుకొచ్చారు. 20 వేల మందికి పైగా సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను రంగంలోకి దించారు. ఇక మహా నిమజ్జన శోభాయాత్రను క్షణక్షణం పర్యవేక్షించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. 10 వేల సీసీ కెమెరాలు, 24 డ్రోన్లు, హైరైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది.

# బిజినెస్

# ఎండీఆర్ ట్యాక్సో, సెస్సో కాదు.. ప్రభుత్వానికి రూపాయి రాదు

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని లాభాలతో ముగించాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సెన్సెక్స్ 315 పాయింట్లు, నిఫ్టీ 77 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 73,525.92 (క్రితం ముగింపు 73,580.54) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత రాణించింది. ఈ క్రమంలోనే 315.20 పాయింట్ల లాభంతో 73,895.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 77.40 పాయింట్ల లాభంతో 23,140.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 105 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4305 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఇక వంట నూనెల ధరలు తగ్గించండి



వంటనూనెల దిగుమతులపై తగ్గించిన సుంకాల ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తి స్థాయిలో బదిలీ చేయాలని కంపెనీలకు కేంద్ర ఆహార శాఖ సూచించింది. ఇందుకు సంబంధించి డిస్ట్రిబ్యూటర్లకి అందించే ధరలను, గరిష్ట రిటైల్ ధరలను (ఎంఆర్‌పీ) సవరించాలని పేర్కొంది. కంపెనీలన్నీ ఈ సూచనలను అమలు చేసేలా చూడాలంటూ వంట నూనెల సంస్థల సంఘాలను ఆదేశించింది. కేంద్రం బుధవారం ముడి సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని (బీసీడీ) 10 శాతం నుంచి సున్నా స్థాయికి, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై 32.5 శాతం నుంచి 22.5 శాతానికి తగ్గించింది. అలాగే, ముడి సోయాబీన్ ఆయిల్, పామాయిల్‌పై బీసీడీ 10 శాతం నుంచి 5 శాతానికి, రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్, పామాయిల్‌పై 32.5 శాతం నుంచి 27.5 శాతానికి తగ్గింది. అంతర్జాతీయంగాను, దేశీయంగాను వంట నూనెల మార్కెట్లలో పరిణామాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, తగు చర్యలు తీసుకుంటూ ఉంటుందని ఆహార శాఖ ఒక అధికారిక ప్రకటనలో వివరించింది. మరోవైపు, దిగుమతి సుంకాల తగ్గింపు నేపథ్యంలో వంట నూనెల రిటైల్ ధరలు తగ్గగలవని పరిశ్రమ సంఘం ఐవీపీఏ తెలిపింది. పండుగ సీజన్‌లో డిమాండ్‌కి తగ్గట్లుగా లభ్యత ఉండేలా చూడటానికి ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుందని వివరించింది. భారత్ దాదాపు 60 శాతం వంట నూనెలను దిగుమతి చేసుకుంటోంది. అధిక దిగుమతులు, రూపాయి క్షీణత కారణంగా అక్టోబర్‌తో ముగిసే మార్కెటింగ్ సంవత్సరంలో వంట నూనెల దిగుమతుల బిల్లుల భారం 9 శాతం ఎగిసి రూ. 1.75 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా.

దిల్లీ: యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపుపై విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రతిపాదిత రుసుములు కేవలం రూ.2వేల కన్నా అధికంగా ఉన్న యూపీఐ లావాదేవీలకే వర్తిస్తాయని గుర్తు చేశారు. అలాగని ఇది పన్నో, సెస్సో కాదని, సర్‌ఛార్జీ అంతకంటే కాదని పేర్కొన్నారు. దీంట్లో ఖజానాకు వచ్చేది ఏమీ ఉండదని స్పష్టంచేశారు. డిజిటల్ పేమెంట్స్ ఎకో సిస్టమ్‌లో యూపీఐ సేవలందిస్తున్న పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు, మర్చంట్ బ్యాంకులు, అందులోని భాగస్వామ్య పక్షాలకే ఈ మొత్తం చేరుతుందని వెల్లడించారు. "ఇది పన్ను కాదు, సెస్ కాదు, సర్‌ఛార్జ్ కూడా కాదు. ఈ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరదు. మొత్తం ఎండీఆర్‌లో 40 శాతం వినియోగదారులు ఉపయోగించే బ్యాంకులకు, 30 శాతం పేమెంట్ గేట్‌వేకి, 20 శాతం యూపీఐ యాప్‌కి, మిగిలిన 10 శాతం యూపీఐ యాప్ స్పాన్సర్ బ్యాంకుకు వెళ్తుంది. ఈ రుసుములు వ్యాపారి మాత్రమే భరించాలి" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సాంకేతిక మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి, మెరుగుదలకు,



ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఛార్జీని చెల్లింపుల వ్యవస్థలోని భాగస్వామి వర్గాలే పంచుకుంటాయని స్పష్టంచేశారు. ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.

క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీలపై ఇప్పటికే వ్యాపారులు ఎండీఆర్ చెల్లిస్తున్నారని నిర్మలా సీతారామన్ గుర్తుచేశారు. యూపీఐలో లావాదేవీలపై ఎండీఆర్‌ను వినియోగదారులపై పడే ఛార్జీగా చూడకూడదన్నారు. రూ.2 వేలు వరకు యూపీఐ లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని తెలిపారు. వ్యక్తి నుంచి వ్యాపారికి చేసే లావాదేవీల్లో సుమారు 96 శాతం ఈ పరిధిలోకి రావని పేర్కొన్నారు. ప్రతిపాదిత ఎండీఆర్ వల్ల వినియోగదారులపై భారం పడుతుందన్న విమర్శల వేళ నిర్మలా సీతారామన్ ఈ మేరకు స్పష్టతనిచ్చారు. అక్టోబర్ 15 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి.

## టిగోర్ స్థానంలో టాటా కొత్త ఏరిస్ సెడాన్.. ధర 5.29 లక్షలు

ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా కార్స్ కొత్త కారును లాంచ్ చేసింది. టిగోర్‌కు కొత్త హంగులు జోడిస్తూ సెడాన్ సెగ్మెంట్‌లో ఏరిస్‌ను విడుదల చేసింది. దీని ధరను రూ.5.29 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా పేర్కొంది. ఐసీఎన్‌జీ వెర్షన్ ధర రూ.6.29 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. మారుతీ సుజుకీ డిజైర్, హ్యుందాయ్ ఆరా మోడళ్లకు గట్టి పోటీ ఇవ్వనుంది. టాటా ఏరిస్ స్లీక్ డిజైన్‌తో వస్తోంది. టియాగోను తలపించేలా ముందు భాగం డిజైన్ ఉంటుంది. ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, డీఆర్ఎల్స్ ఇచ్చారు. డైమండ్ కట్ కలిగిన 15 అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. త్రీస్పోక్ స్టీరింగ్ వీల్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఫ్రీ ఫ్లోటింగ్ కలిగిన 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేకు సపోర్ట్ చేస్తుంది. వెంటిలేటెడ్ సీట్లు, డ్యూయల్ వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్లు ఉన్నాయి. ఆరు ఎయిర్‌బ్యాగులు, హైబీమ్ అలర్ట్, ఈఎస్‌పీ, టీపీఎంఎస్, హిల్‌హోల్డ్ కంట్రోల్, బ్లైండ్ వ్యూ మానిటరింగ్, కార్నర్ స్టెబిలిటీ కంట్రోల్, 360 డిగ్రీల కెమెరా, బిల్ట్-ఇన్ డ్యాష్‌క్యామ్ రికార్డర్ ఉన్నాయి. ఇక ఇంజిన్ విషయానికొస్తే.. ఇది పెట్రోల్, సీఎన్‌జీ వెర్షన్లలో మాన్యువల్, ఆటోమేటెడ్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లతో లభిస్తుంది. ఇందులో 1.2 లీటర్




నాచురల్లీ యాస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ అమర్చారు. ఇది 86 హెచ్‌పీ పవర్‌ను, 113 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మాన్యువల్, ఆటోట్రాన్స్‌మిషన్ కలిగిన ఐ-సీఎన్‌జీ ఆప్షన్‌తోనూ లభిస్తుంది. ఇందులో ట్విన్ సిలిండర్ ఐసీఎన్‌జీ టెక్నాలజీని వినియోగించారు. అయినప్పటికీ 419 లీటర్ల కెపాసిటీ కలిగిన బూట్ స్పేస్ లభించేలా డిజైన్ చేశారు. ప్రత్యేకంగా ప్రైవేట్ కస్టమర్ల కోసం డిజైన్, సౌకర్యం, టెక్నాలజీ, ఫీచర్లు ఉండేలా రూపొందించారు. రోజువారీ వినియోగంతో పాటు, సుదూర ప్రయాణాలకు అనుగుణంగా ఈ సెడాన్‌ను డిజైన్ చేశారు.

# రెండుగా చీలిన భారత్ దంచేసిన కోహ్లి, రోహిత్.. గిల్ ప్లాఫ్ షో!

వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ నేపథ్యంలో ఆదివారం తిరువనంతపురం వేదికగా టీమిండియా తొలి వన్డే ఆడనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రాక్టీస్ ఆరంభించిన భారత జట్టు శుక్రవారం రెండు జట్లుగా విడిపోయి ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడాయి. ఇండియా-ఏ జట్టులో గిల్, కోహ్లి, జడేజా, రుతురాజ్, కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చేయగా, ఇండియా-బి జట్టులో రోహిత్ శర్మ, జైస్వాల్, ధ్రువ్ జురెల్, నితీశ్‌కుమార్ రెడ్డి, నమన్ ధిర్‌లు బ్యాటింగ్ చేశారు.

ఇరుజట్లు 50 ఓవర్ల మ్యాచ్ ఆడాయి. ఈ మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టు విజయం సాధించింది. సీనియర్లు కోహ్లి, రోహిత్‌లు బ్యాటింగ్‌లో అదరగొట్టగా, కెప్టెన్ గిల్ ప్లాఫ్ అయ్యాడు. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా-ఎ 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 319 పరుగులు చేసింది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి 88 బంతుల్లో 91 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా 39 బంతుల్లో 45 పరుగులతో అజేయంగా నిలిచాడు. రుతురాజ్ గైక్వాడ్ 38 బంతుల్లో 42 పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ 29 బంతుల్లో 36 పరుగులతో రాణించాడు. కానీ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ మాత్రం 8 బంతుల్లో 7 పరుగులే చేసి పెవిలియన్ చేరాడు.

అనంతరం 320 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా-బి 50 ఓవర్లలో 7 వికెట్లకు 309 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 68 బంతుల్లో 72 పరుగులతో ఆకట్టుకోగా.. రోహిత్ శర్మ 59 బంతుల్లో 64 పరుగులు చేశాడు. వీరిద్దరూ జట్టుకు మంచి ఆరంభాన్ని అందించారు. మిడిలార్డర్‌లో నితీష్ కుమార్ రెడ్డి కీలక



ఇన్నింగ్స్ ఆడాడు. 57 బంతుల్లో 61 పరుగులు చేసి జట్టు స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. నమన్ ధిర్ 28 బంతుల్లో 31 పరుగులు చేశాడు. అలా చివరికి ఇండియా-బి 309 పరుగులకే పరిమితమై ఓటమి చవిచూసింది. మొత్తం మీద ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ద్వారా కోహ్లి, రోహిత్ తమ బ్యాటింగ్‌తో అలరించారు. తొలి వన్డే తిరువనంతపురం వేదికగా జరుగనుండగా, రెండో మ్యాచ్ గౌహతి వేదికగా సెప్టెంబర్ 30న ఉంటుంది. అక్టోబర్ 3వ తేదీన న్యూ ఛండీఘర్ వేదికగా చివరి మ్యాచ్ జరగుంది. ఈ వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇద్దరూ బరిలోకి దిగనున్నారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి ఇరుజట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ షురూ కానుంది.

## పోల్ వాల్ట్‌లో నవశకం..
## తొలి పతకంతో చరిత్ర సృష్టించిన బరానిక..!



ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అదుర్స్ అనిపిస్తున్నారు. ఒకరిద్దరు విఫలమైనా.. మిగతావారు మాత్రం అంచనాలు అందుకుంటూ పతకాలు కొల్లగొడుతున్నారు. పురుషుల 10 వేల మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ రజతంతో మెరిసిన కాసేపటికే బరానికా ఎలంగోవన్ చరిత్రాత్మక పతకం సాధించింది. ఎన్నడూ ఆసియాడ్‌లో పతకం గెలవని పోల్ వాల్ట్‌లో అద్భుతం చేసిన తను కాంస్యంతో మెరిసింది. తద్వారా ఈ ఆటలో మన దేశానికి మొట్టమొదటి పతకం అందించిన అథ్లెట్‌గా అవతరించిందీ 29 ఏళ్ల తమిళ వనిత. జపాన్‌లోని నగోయలో మువ్వన్నెల జెండాను రెపరెపలాడిస్తున్నారు అథ్లెట్లు. ఒకరితర్వాత ఒకరు పోడియం మీద నిలుస్తూ యావత్ భారతావనిని పులకింపజేస్తున్నారు. మహిళల 10 వేల మీటర్ల పరుగులో నిన్న సీమా కుమారి 16 ఏళ్ల కరువు తీర్చుతూ పతకం ఒడిసిపట్టగా.. ఈసారి బరానిక ఎలంగోవన్ పోల్ వాల్ట్‌లో చరిత్ర లిఖించింది. ఆసియా క్రీడల్లో ఇప్పటివరకూ పోల్‌వాల్ట్‌లో ఎవరూ సాధించిన ఘతన సొంతం చేసుకుంటూ పతకంతో మురిసింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో అబ్బురపరిచే విన్యాసం చేసింది బరానిక. ఒత్తిడిని జయించి.. గుండెనిండా ఆత్మవిశ్వాసంతో 4.15 మీటర్ల ఎత్తు దూకింది. దాంతో.. మూడో స్థానం ఖాయమవ్వగా.. ఈ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి పతకం వచ్చింది. జాతీయ స్థాయిలో రికార్డులు నెలకొల్పిన బరానిక ఈసారి ఆసియాడ్‌లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. దాంతో.. ప్రస్తుతం ఈ తమిళ మహిళ పేరు నెట్టింట మార్మోగిపోతోంది.

# స్పోర్ట్స్

## అప్పుడు కాంస్యం.. ఇప్పుడు రజతం.. మారథాన్‌లో మళ్లీ మెరిసిన గుల్వీర్..!



జపాన్‌లోని నగోయలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు మెరుస్తున్నారు. పురుషుల100 మీటర్ల పరుగులో గురిందెర్వీర్ సింగ్, అనిమేశ్ కుజుర్‌లు నిరాశపరిచినా.. 'నేనున్నాంటూ' మారథాన్ పరుగులో గుల్వీర్ సింగ్ పతకంతో మెరిశాడు. 10 వేల మీటర్లలో సత్తా చాటిన గుల్వీర్ రెండో స్థానంలో నిలిచి దేశానికి సిల్వర్ మెడల్ అందించాడు. దాంతో.. ఆసియాడ్‌లో వరసగా రెండో పతకం ఖాతాలో వేసుకున్నాడీ రన్నర్. 2023లో హంగ్జూలో గుల్వీర్ కాంస్యం సాధించాడు. పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ వెండి వెలుగులు విరజిమ్మాడు. పురుషుల 10 వేల మీటర్ల పరుగులో అసమాన పట్టుదలను ప్రదర్శించిన అతడు సిల్వర్ మెడల్ సాధించాడు. ఆసియాడ్ వంటి పెద్ద వేదికలపై నేను ఎప్పుడూ నిరాశపరచను అని చాటుతూ పోడియం మీద సగర్వంగా నిలబడ్డాడీ రన్నర్. శుక్రవారం జరిగిన పురుషుల 10 వేల మీటర్ల పరుగులో గుల్వీర్ 28:29.38 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరుకున్నాడు. అతడి కంటే 1.87 సెకన్ల ముందుగా పరుగు పూర్తి చేసిన బిర్హను బలెవ్(బహ్రెయిన్) స్వర్ణం ఎగరేసుకుపోయాడు.

### మిశ్రమ ఫలితాలు

అథ్లెటిక్స్‌లో భారత్‌కు ఆరోరోజు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల 100 మీటర్లలో గురిందెర్వీర్ సింగ్, అనిమేశ్ కుజుర్‌లు నిరాశపరిచారు. 10.38 సెకన్లతో అనిమేశ్ సెమీస్ ముందే వెనుదిరిగాడు. 10.32 సెకన్లతో సెమీస్ చేరిన గురిందెర్వీర్ ఫైనల్‌కు అర్హత సాధించలేదు. ఈ ఇద్దరూ విఫలమైన చోట.. గుల్వీర్ సింగ్ వెండితో భారతావని పులకించేలా చేశాడు. మొత్తంగా ఈ విభాగంలో భారత్‌కు అతడు రెండో పతకం అందించాడు. గురువారం మహిళల 10 వేల మీటర్ల పరుగులో సీమా కుమారి కాంస్యంతో చరిత్ర సృష్టించింది. 16 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ పతకంతో మురిసింది సీమ.




# నవంబర్ 20న గ్రాండ్‌గా వస్తున్న 'రాయవలస'..

## రాధిక జయంతి దర్శకత్వంలో యాక్షన్ ధమాకా!

హీరోగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునేందుకు సిద్ధమవుతున్న నూతన నటుడు కార్తిక్ జయంతి కథానాయకుడిగా పరిచయమవుతున్న తాజా చిత్రం "రాయవలస". పూర్తిస్థాయి యాక్షన్, పవర్‌ఫుల్ ఎమోషన్స్ కలగలిపిన మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు రాధిక జయంతి దర్శకత్వం వహిస్తున్నారు. ఘుఎంబచీ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత గోపీ కృష్ణ జె ఈ చిత్రాన్ని అత్యంత భారీ నిర్మాణ విలువలతో నిర్మించారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా టీజర్‌కు విశేష స్పందన లభించడమే కాకుండా, చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. డెబ్యూ నటుడైనప్పటికీ కార్తిక్ జయంతి తన ఇంటెన్స్ లుక్, పవర్‌ఫుల్ బాడీ లాంగ్వేజ్‌తో సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో మేకర్స్ తాజాగా ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. రాబోయే నవంబర్ 20వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు. ఇక తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌లో హీరో కార్తిక్ జయంతి చేతిలో త్రిశూలం పట్టుకుని, అమ్మవారి విగ్రహం ముందు అత్యంత పవర్‌ఫుల్ భావోద్వేగంతో నిలబడి ఉన్న తీరు సినిమాలోని యాక్షన్ డెప్త్‌ను, రౌద్రాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ చిత్రంలో కార్తిక్ సరసన శ్రీష నులు కథానాయికగా నటిస్తుండగా, రాఖీ ఎ ఈ కథకు ఆకర్షణీయమైన మాటలు, కథనాన్ని అందించారు. సీనియర్ నటీనటులైన అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్‌లతో పాటు ప్రముఖ నటులు త్రినాధ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు వంటి దిగ్గజ తారాగణం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు ప్రధాన బలంగా మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్ బాలా స్వరపరిచిన సంగీతం నిలవనుంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు రాసిన సాహిత్యాన్ని ప్రముఖ గాయకులు రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, మరియు కార్తిక్ జయంతి ఆలపించడం విశేషం. ఈ చిత్రానికి విఆర్‌కే నాయుడు (కిట్టు) ఛాయాగ్రహణం అందించగా, ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ కూర్పు బాధ్యతలు నిర్వహించారు. మల్లేశ్ షాలియోన్ యాక్షన్ కొరియోగ్రఫీ, రాజ్ పైడే నృత్య రీతులు సమకూర్చగా, తేజస్వి సజ్జా పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు. పక్కా యాక్షన్, మెలోడీ, భావోద్వేగాలు కలగలిపిన కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం నవంబర్ 20న ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# 'పార్కింగ్' దర్శకుడితో శివకార్తికేయన్ కొత్త సినిమా.. పూజా కార్యక్రమాలతో లాంచ్!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న తాజా సినిమా 'ఎస్కే27' అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన 'పార్కింగ్' చిత్రంతో జాతీయ అవార్డును గెలుచుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ రామ్‌కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రొడక్షన్ పనులు గ్రాండ్‌గా మొదలయ్యాయి. ఈ చిత్రంలో శివకార్తికేయన్ సరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువ సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నట్లు సమాచారం. పర్ఫెక్ట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శివకార్తికేయన్ తన తదుపరి సినిమాలతో పాటు ఈ 'ఎస్కే27' షూటింగ్ షెడ్యూల్స్‌ను కూడా బ్యాలెన్స్ చేయనున్నారు.

# విజయదశమికే రణబాలి.. రిలీజ్‌పై క్లారిటీ




టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తోన్న చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ అక్టోబర్ 16 విడుదల కానుంది. ఇప్పుడికే విడుదలైన టీజర్ ఏందయ్యా సామీ ఫుల్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందించారు. దసరా బరిలో నిలిచిన ఈ మూవీ రిలీజ్ డేట్‌పై మైత్రి మూవీ మేకర్స్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. అక్టోబర్ 16న రణబాలి గ్రాండ్ రిలీజ్ కానుందని ప్రత్యేక పోస్టర్ పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ తిలకం పెట్టుకుని కనిపించారు. ఈ లేటెస్ట్ పోస్టర్ విజయ్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ సినిమాకు ఈ అజయ్, అతుల్ సంగీతమందించారు

# సందీప్ కిషన్ సిగ్మా.. ఐటమ్ సాంగ్ రిలీజ్



సందీప్ కిషన్ హీరోగా, ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటించిన చిత్రం సిగ్మా. ఈ మూవీలో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన సినిమా గాంధీ జయంతి రోజున థియేటర్లలో సందడి చేయనుంది. ఇటీవలే సిగ్మా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి సులోచన అంటూ సాగే క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు కృష్ణ చైతన్య లిరిక్స్ అందించగా.. శృతి రంజని ఆలపించారు. ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు. . ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ ఈ చిత్రాన్ని కోస్తాంధ్ర, తెలంగాణలో విడుదల చేయనుండగా.. ఎన్ వీఆర్ సినిమా సీడెడ్‌లో రిలీజ్ చేస్తోంది. కాగా.. ఈ చిత్రంలో రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబు దాసన్, యోగ్ జాపీ కీలక పాత్రలు పోషించారు.

# అందం, టాలెంట్ ఉన్నా అదృష్టం కలిసిరావడం లేదు.. కాయాదు లోహర్‌కు వరుసగా మూడో షాక్?

చిత్ర పరిశ్రమలో అందం, అభినయం ఉన్నప్పటికీ సరైన విజయాలు దక్కాలంటే కొంత అదృష్టం కూడా కలిసి రావాల్సిందే. వరుసగా అవకాశాలు వస్తున్నా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోతే హీరోయిన్ల కెరీర్‌పై ఆ ప్రభావం పడుతుంది. ప్రస్తుతం యువ కథానాయిక కాయాదు లోహర్ కెరీర్ పరిస్థితి కూడా ఇలాంటి దశలోనే ఉందనే చర్చ టాలీవుడ్‌లో జరుగుతోంది. అస్సాంలో జన్మించిన కాయాదు లోహర్ పుణెలో చదువుకున్నారు. 2021లో విడుదలైన కన్నడ చిత్రం 'ముగిల్‌పేట'తో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైన ఆమె.. ఆ తర్వాత మలయాళంతో పాటు తెలుగు సినిమాల్లోనూ అవకాశాలు అందుకున్నారు. తెలుగులో శ్రీ విష్ణు హీరోగా నటించిన 'అల్లూరి' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అయితే భారీ అంచనాలతో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. సినిమాలో కయాదు తన అందం, నటనతో ఆకట్టుకున్నప్పటికీ.. ఆ సినిమా తర్వాత ఆమెకు వరుసగా పెద్ద అవకాశాలు దక్కలేదు. కొంత విరామం తర్వాత విశ్వక్ సేన్, అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వచ్చిన 'ఫంకీ'లో నటించారు. ఇందులో సినీ నిర్మాణ కుటుంబానికి చెందిన యువతిగా, తండ్రి బాధ్యతలను తీసుకుని స్వయంగా సినిమా నిర్మాణంలోకి అడుగుపెట్టే పాత్రలో కనిపించారు. కథలో సినీ నేపథ్యం ఉండటంతో పాటు నటనకు అవకాశం ఉన్న పాత్ర అయినప్పటికీ.. ఆ సినిమా కూడా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. దీంతో తెలుగులో కాయాదు నటించిన తొలి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకోలేకపోయాయి. అయితే ఆ పరాజయాలతో కయాదు వెనక్కి తగ్గలేదు. ఏకంగా నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్'లో అవకాశం దక్కించుకున్నారు. దీంతో ఈ సినిమా తన కెరీర్‌కు మంచి మలుపు అవుతుందని అభిమానులు, సినీ వర్గాలు భావించాయి. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆమె పాత్రపై మాత్రం భిన్నమైన చర్చ మొదలైంది. 'ది ప్యారడైజ్'లో కాయాదు సుబ్బు అనే యువతి పాత్రలో కనిపించారు. సినిమాల్లో హీరోయిన్ కావాలనే కలతో మద్రాస్ వెళ్లే ఆమెకు ఆశించిన అవకాశాలు దక్కవు. మరోవైపు తండ్రి చేసిన అప్పుల కారణంగా కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులు ఆమె జీవితాన్ని మరో మలుపు తిప్పుతాయి. తండ్రి పరువు నిలబెట్టేందుకు డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బీ గ్రేడ్ చిత్రాల్లో నటించే పరిస్థితికి ఆమె పాత్ర చేరుతుంది. అయితే ఈ పాత్రను తెరపై చూపించిన విధానంపైనే ప్రేక్షకుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో గ్లామర్‌ను ఎక్కువగా చూపించడం, తల్లి పాత్రతో కలిసి చిత్రీకరించిన సన్నివేశాలు, పాత్రలోని భావోద్వేగం కంటే కొన్ని వివాదాస్పద అంశాలే ఎక్కువగా చర్చకు రావడం వంటి విషయాలను నెటిజన్లు ప్రస్తావిస్తున్నారు. దీంతో కథలో కీలకమైన పాత్ర అయినప్పటికీ.. కాయాదు పాత్రకు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా సినిమా విజయం సాధించకపోయినా నటీనటుల పాత్రలకు మంచి పేరు వస్తే వారికి తదుపరి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. కానీ 'ది ప్యారడైజ్' విషయంలో కాయాదు పాత్రపై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా కనిపించడం ఆమె అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. ఇప్పటికే వరుసగా రెండు తెలుగు సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోకపోగా.. మూడో చిత్రంగా వచ్చిన 'ది ప్యారడైజ్'లోనూ పాత్రపై విమర్శలు రావడంతో కయాదు తదుపరి అడుగులపై ఆసక్తి నెలకొంది. అందం, ప్రతిభ ఉన్న ఈ యువ కథానాయికకు సరైన కథ, బలమైన పాత్ర లభిస్తే తనను తాను నిరూపించుకునే అవకాశం ఉంటుంది. ఇకపై ఆమె ఎలాంటి కథలను ఎంచుకుంటారు? ఎలాంటి పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు? అనేది ఆమె కెరీర్‌లో కీలకంగా మారనుంది.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512